RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and registar.

News from the Unreached

AMS NEWS

www.ashishmediaservices.blogspot.com

Contant No. : 7075458621

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 25 ‖ సంచిక :267 ‖ హైదరాబాద్ ‖ మంగళవారం, డిసెంబర్ 10, 2024 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12

# 4 కోట్ల ప్రజల భావోద్వేగం



- ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ మాస్ వార్నింగ్
- తెలంగాణ తల్లి అంటే కేవలం భావన మాత్రమే కాదు
- చరిత్ర ఉన్నంత వరకు తెలంగాణ తల్లి నిలిచిపోవాలి: అసెంబ్లీలో రేవంత్ రెడ్డి
- తెలంగాణను ఇచ్చిన గొప్ప నాయకురాలు సోనియాగాంధీ అన్న రేవంత్
- 4 కోట్ల ప్రజల భావోద్వేగం తెలంగాణ తల్లి అని వ్యాఖ్య
- చాకలి ఐలమ్మ, సమ్మక్క, సారలమ్మల స్ఫూర్తితో విగ్రహాన్ని రూపొందించామని వెల్లడి

**హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి, కోట్లాది ప్రజల ఆంకాంక్షలను సోనియాగాంధీ నెరవేర్చారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. మన దశాబ్దాల కలను నెరవేర్చిన గొప్ప నాయకురాలు సోనియా అని కితాబునిచ్చారు. సోనియా 78వ జన్మదినం సందర్భంగా ఆమెకు తెలంగాణ ప్రజల తరపున శుభాకాంక్షలు తెలిపారు. డిసెంబర్ 9 తెలంగాణకు పర్వదినమని... 2009 డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించి ప్రకటన వచ్చిందని ఆయన చెప్పారు. నా తెలంగాణ... కోటి రతనాల వీణ అన్న దాశరథి మాటలు సత్యమని అన్నారు. ఏ జాతికైనా ఆ జాతి అస్తిత్వమే గుర్తింపు అని చెప్పారు. అసెంబ్లీలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తొలి రోజు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. తెలంగాణ తల్లిపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను గట్టిగా తిప్పి కొట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. "తెలంగాణ తల్లి వేరు, దేవత వేరు. ఏ తల్లికి కిరీటం ఉండదు. దేవతలకు మాత్రమే కిరీటం ఉంటుంది..ప్రభుత్వం ఆవిష్కరిస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహాన్ని. తెలంగాణ గ్రామ దేవత పోచమ్మకు కిరీటం ఉంటుందా. ఈ విషయాన్ని జనాలకు వివరించాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ పోరాటంలో సకల జనులను ఏకం చేసింది తెలంగాణ తల్లి అని రేవంత్ అన్నారు. ప్రజలను నిరంతరం చైతన్యపరిచి, లక్ష్యసాధన వైపు నడిపిన తల్లి తెలంగాణ తల్లి అని చెప్పారు. తెలంగాణ తల్లికి గుర్తింపు లేదని... ప్రజాపోరాటాలకు ఊపిరి పోసిన మాతృమూర్తిని గౌరవించుకునేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. తెలంగాణ తల్లి అంటే కేవలం భావన మాత్రమే కాదని... 4 కోట్ల ప్రజల



## రాష్ట్రాన్ని సంక్షేమం వైపు నడిపిస్తున్నాం

- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 'టీఎస్'ను 'టీజీ'గా మార్చాం
- ఈ రోజు చరిత్రలో నిలిచిపోతుందన్న సీఎం
- ఉద్యమం రోజుల్లో 'టీజీ' అని రాసుకున్నామని వెల్లడి
- తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి
- సచివాలయం ప్రాంగణంలో 20 అడుగుల కాంస్య విగ్రహం ఆవిష్కరణ
- పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు
- అందెశ్రీని సన్మానించిన సీఎం రేవంత్ రెడ్డి



## మా తడఖా చూపిస్తాం..



- సుల్తాన్ బజార్ ఏసీపీ, సీఐ క్షమాపణలు చెప్పాల్సిందే..
- లేదంటే రేవంత్ రెడ్డికి మా తడఖా ఏంటో చూపిస్తాం.. ఆశాల వార్నింగ్
- అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు తమకు రూ. 18 వేలు ఫిక్స్‌డ్ జీతాలు ఇవ్వాలని నిరసన
- పోలీసులు తమకు క్షమాపణలు చెప్పకపోతే పరిస్థితి వేరేలా ఉంటదని ఆశా వర్కర్లు హెచ్చరిక

## ఏడాదిలో ఏం చేయకపోయినా సంబురాలా..



- కాంగ్రెస్ సర్కారుపై ఎమ్మెల్సీ కవిత ఫైర్
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ఇవ్వగలిగినన్ని హామీలు ఇచ్చింది
- వారి హామీలను నమ్మి ప్రజలు అధికారం కట్టబెడితే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మినహా మరే ఒక్క హామీని కూడా ప్రభుత్వం నిలబెట్టుకోలేదు

## ఎల్ఐసీ ఏజెంట్లుగా మహిళలు



- మహిళలకు గుడ్ న్యూస్..
- ఎల్ఐసీ బీమా సఖి యోజన పథకం ప్రారంభం
- ప్రతి రంగంలోనూ మహిళలు రాణించేలా చేసేందుకు కట్టుబడి ఉన్నాం
- లింగ సమానత్వం, వివిధ రంగాల్లో మహిళా సాధికారతను మరింత ముందుకు తీసుకు వెళ్లేందుకు ఈ పథకాన్ని తీసుకువచ్చాం"
- భారతీయ గ్రంథాలు తొమ్మిదో సంఖ్యను అత్యంత శుభప్రదంగా భావిస్తాయి

## ఆర్బీఐ కొత్త గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా



- రేపటితో ముగియనున్న శక్తికాంత దాస్ పదవీకాలం
- ప్రస్తుతం రెవెన్యూ శాఖ కార్యదర్శిగా ఉన్న సంజయ్ మల్హోత్రా
- మల్హోత్రా నియామకానికి కేంద్ర క్యాబినెట్ నియామకాల కమిటీ ఆమోదం
- ఆర్బీఐ 26వ గవర్నర్‌గా మూడేళ్ల పాటు కొనసాగనున్న మల్హోత్రా

# చరిత్రకు దర్పణంగా తెలంగాణ తల్లి

- తల్లి రూపకల్పనపై అసెంబ్లీలో బీఆర్ఎస్ మాట్లాడుతుందని అనుకున్నాం
- ఉద్దేశపూర్వకంగానే సభకు దూరంగా ఉన్నారు
- రూల్స్‌కు విరుద్ధంగా తాము కూడా సభకు రాకుండా అడ్డుకునే ప్రయత్నం జరిగిందన్నారు.
- మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్**

మన చరిత్రకు దర్పణంగా తెలంగాణ తల్లిని రూపొందించామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. తెలంగాణ అసెంబ్లీలో తెలంగాణ తల్లిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... తల్లి రూపకల్పనపై అసెంబ్లీలో బీఆర్ఎస్ మాట్లాడుతుందని అనుకున్నామని.. ఉద్దేశపూర్వకంగానే సభకు దూరంగా ఉన్నారని మండిపడ్డారు. రూల్స్‌కు విరుద్ధంగా తాము కూడా సభకు రాకుండా అడ్డుకునే ప్రయత్నం జరిగిందన్నారు. ఈ ఒక్క రోజు రాజకీయాలు పక్కన పెట్టిన ఆవిష్కరణలో పాల్గొనాలని బీఆర్ఎస్ పార్టీ నేతలను మంత్రి శ్రీధర్ బాబు కోరారు.

**బతుకమ్మ ఉంటే బాగుండేది: బీజేపీ ఎమ్మెల్యే**

తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పనలో అన్ని పార్టీలతో చర్చించి నిర్ణయం తీసుకుంటే బాగుండేదని బీజేపీ ఎమ్మెల్యే పాయల శంకర్ అభిప్రాయపడ్డారు. "తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మ



## ఈ సెషన్‌లోనే పార్లమెంట్ ముందుకు 'వన్ నేషన్.. వన్ ఎలక్షన్' బిల్లు

- ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని సర్కారు యోచన
- లోక్‌సభ ఎన్నికలతోపాటే వివిధ రాష్ట్రాల అసెంబ్లీలకు కూడా ఒకే దఫా ఎన్నికలు నిర్వహించడం కోసం ఈ బిల్లును తీసుకొచ్చిన కేంద్రం
- ప్రభుత్వం నియమించిన కమిటీ ఈ బిల్లుకు సంబంధించి పలు సిఫారసులు చేసింది.

# బయ్యారం మండల కేంద్రంలో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు..



బయ్యారం డిసెంబర్09(వుదయం ప్రతినిధి): బయ్యారం మండల కేంద్రంలో ప్రధాన రహదారిలో రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర మండల యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు కేక్‌ను కట్ చేసి మిఠాయిలు తినిపించుకున్నారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ సోనియా గాంధీ జన్మదినం రోజునే తెలంగాణ ప్రకటన వచ్చిందని పేర్కొన్నారు.ఇచ్చిన మాట ప్రకారం సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని నేతలు పేర్కొన్నారు.తెలంగాణ ఇచ్చిన నిజమైన తెలంగాణ తల్లి సోనియా గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,తిరుమల ప్రభాకర్ రెడ్డి,వేల్పుల శ్రీనివాస్,భూక్యా ప్రవీణ్ నాయక్,సూరం సుధాకర్ రెడ్డి,తిరుమల చంద్రా రెడ్డి,మంద నాగరాజు,తమ్మిశెట్టి వెంకటపతి,చెరుకుపల్లి నర్సయ్య,మధుకర్ రాజు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి.మాజీ మంత్రివర్యులు

**కే.సి.ఆర్ దీక్షా దివాస్ వల్లే తెలంగాణ రాష్ట్రానికి నిజమైన విజయ దివాస్.**

**౨-కె.సి.ఆర్ సుదీర్ఘ పోరాటం వల్లే డిసెంబర్9 తెలంగాణ ప్రకటన**

**౨-సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి.మాజీ మంత్రివర్యులు**



వనపర్తి డిసెంబర్9(వుదయం ప్రతినిధి): కె.సి.ఆర్ సుదీర్ఘ పోరాటం 11రోజుల ఆమరణ దీక్ష వల్ల,తెలంగాణరాష్ట్రప్రకటన,డిసెంబర్9నవెలువడిందని ఎవరి దయాధాక్షిణ్యాల వల్లగాని రాలేదని కె.సి.ఆర్ పోరాట అర్హత,దక్షత వల్లనే రాష్ట్ర ప్రకటన వెలువడిన రోజు కాబట్టి ఈరోజు విజయ దివాస్ జరుపుకుంటున్నామని నిరంజన్ రెడ్డి గారు స్పష్టం చేశారు. ధీక్షా దివాస్ రోజు సందర్భంగా గౌరవ నిరంజన్ రెడ్డి గారు గోపాల్ పేట మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంత్ మరియు అమరవీరులు పోలీస్ కిష్టయ్య,యాదయ్య,సువర్ణ తదితరులకు నివాళులు అర్పించారు.కె.సి.ఆర్ 14 ఏండ్ల సుదీర్ఘ పోరటంతో రాష్ట్రాన్ని సాధించి అధికారం చేపట్టి తెలంగాణను బంగారు తెలంగాణ దిశగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం చేపట్టి అభివృద్ధిలో అగ్రభాగాన నిలబెట్టా రని అన్నారూ రెండు తరాల పోరాటం తర్వాత మూడవ తరం కె.సి.ఆర్ నాయకత్వములో సాధించుకున్న తెలంగాణ చేజారి నేటికీ సంవత్సరం అయ్యిందని నేటి పాలకులు 100 రోజుల్లో చేస్తామన్న హామీలు సంవత్సరం అయినా నెరవెరక ప్రజలు నానా గోసపడుతున్నారని అన్నారు.తెలంగాణ లక్ష్యాలు నెరవేర్చుకొనుటకు మరో ఉద్యమం చేయాల్సిన ఆవశ్యకత మళ్ళీ ఏర్పడిందని తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండి కె.సి.ఆర్ గారికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.డాక్టర్.అంబేద్కర్ గారికి నిరంజనుడి ఘన నివాళులు..గోపాల్ పేట మండల కేంద్రంలో నూతనంగా ఆవిష్కరించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ గారికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళుఅర్పించారు.అదేవిధంగా జ్యోతిరావు పూలే, జాగ్జీవన్ రామ్ గార్లకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి,గోపాల్ పేట పట్టణ,మండల నాయకులు పాల్గొన్నారు..

# కనగల్ మండలంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మిక తనిఖీలు

**కస్తూరి గాంధీ బాలిక విద్యాలయం తనిఖి**

**కనగల్ మండలానికి మంజూరైన జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి స్థల పరిశీలన**



నల్లగొండ డిసెంబర్ 09(వుదయం ప్రతినిధి): కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టల్లు, ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య లోపం, మధ్యాహ్న భోజనంలో పరిశుభ్రత ,నాణ్యత లేకుంటే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. నల్గొండ జిల్లా, కనగల్ మండలానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జూనియర్ కళాశాలను మంజూరు చేయగా ,కళాశాల భవన నిర్మాణానికి స్థల పరిశీలన నిమిత్తం సోమవారం జిల్లా కలెక్టర్ కనగల్ మండల కేంద్రానికి వచ్చారు. ముందుగా ఎస్ఎల్బీసీ ఆవరణలో ఉన్న తాసిల్దార్ కార్యాలయ చుట్టుపక్కల జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఆ తర్వాత సర్వేనెంబర్ 591లో కేజీబీవీ పక్కన స్థలాన్ని చూశారు. అంతేకాక 339 సర్వే నెంబర్లో పల్లె ప్రకృతి వనం వద్ద కలెక్టర్ స్థలాన్ని పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం గతవారం కనగల్ ,తిప్పర్తి మండలాలకు జూనియర్ కళాశాలలను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే .అయితే కనగల్ మండలంలో జూనియర్ కళాశాల తో పాటు, ప్రతిక్ ఫౌండేషన్ సహకారంతో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి స్థలాన్ని చూడాలన్న రాష్ట్ర రోడ్లు,భవనాలు ,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సోమవారం ఉదయమే స్థల పరిశీలన చేశారు. కాగా జూనియర్ కళాశాల, ఇండోర్ స్టేడియం రెండింటికి సుమారు 10 ఎకరాల స్థలం అవసరం ఉంది. ఈ స్థల సేకరణకై పైన పేర్కొన్న మూడు ప్రదేశాలలో జిల్లా కలెక్టర్, నల్గొండ ఆర్డిఓ అశోక్ రెడ్డి ,తాసిల్దార్ పద్మ లతో కలిసి స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పక్కనే ఉన్న కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయానికి వెళ్లి వంటగదిని,పాఠశాల పరిసరాలను, పాత్రలు శుభ్రం చేసే ప్రదేశాన్ని పరిశీలించారు. కిచెన్,పాఠశాల ఆవరణలో పరిశుభ్రత లోపించడంపై ప్రిన్సిపాల్ పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాగా కనగల్ కేజీబీవీలో మొత్తం 230 మంది విద్యార్థులు ఉండగా, 3 తరగతి గదులలో బెంచీలు లేక విద్యార్థులు కింద కూర్చోవడం గమనించిన జిల్లా కలెక్టర్ తక్షణమే బెంచీల ఏర్పాటు కై బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కు లేఖ రాయాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. అంతేకాక కేజీబీవీలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాలని చెప్పారు.

# మద్నూర్ లో తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ గారి ఘనంగా జన్మదిన వేడుకలు.



కామారెడ్డి జుక్కల్ నియోజకవర్గం డిసెంబర్09(వుదయం ప్రతినిధి): నాలుగు కోట్ల మంది ప్రజల ఆకాంక్షలను గుర్తించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటుచేసిన శ్రీమతి సోనియా గాంధీ గారికి రాష్ట్ర ప్రజలు ఎప్పుడూ రుణపడి ఉంటారు. ఆ మాతృమూర్తికి జన్మదిన శుభకాంక్షలు తెలియచేస్తూ జన్మదిన వేడుకలు మద్నూర్ మండల కేంద్రంలో మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య రమేష్ గారి అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మద్నూర్ మండలం నాయకులు పాల్గొన్నారు...

# బాధితుడికి చెక్కు అందజేత



బాసర డిసెంబర్ 09 ( వుదయం ప్రతినిధి) పట్టణ బిజెపి కార్యాలయంలో నియోజవర్గం ఎమ్మెల్యే.రామారావు పటేల్ కృషితో బాసర గ్రామానికి చెందిన గుండ్ల విజయకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మాజీ సర్పంచ్. సతీష్ రావు చేతుల మీదుగా అందజేసారు.. .గత కొన్ని రోజులుగా గంగపుత్రుడి కాళ్లకు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన విషయం తెలిసిందే. పేద బడుగు బలహీన వర్గాల కోసం ఎమ్మెల్యే రామారావు పటేల్ అహర్నిశలు కృషి చేస్తున్నారని , ఆయన అసెంబ్లీలో బిజీ ఉండడంతో బాధితులకు చెక్కును అందజేయడం జరిగిందని మాజీ సర్పంచ్ సతీష్ రావ్ తెలిపారు.

## పెద్ద కొడప్ గల్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు..



(వుదయంప్రతినిది)జుక్కల్ నియోజకవర్గం కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్ గల్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.పార్టీ కార్యాలయంలో నాయకులు ,కార్యకర్తలు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు.పటాకులు పేల్చి సోనియమ్మ జిందాబాద్,కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అంటూ నినదించారు.అనంతరం ప్రాథమిక,జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు పెన్నులు,అరటి పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి,చిప్ప మోహన్,నాగిరెడ్డి, అక్కలి సాయి రెడ్డి,మల్లప్పపటేల్, శ్యామప్ప, బస్వరాజ్ దేశాయ్,డాక్టర్ సంజీవ్,మారుతి,శ్రీను,రషీద్ ఫిరోజ్,గణపతి,అహ్మద్,హొన్నాండ్లు,పండరి,మాష్టాజి,బచ్చన్ తదితరులు పాల్గొన్నారు..

## అసెంబ్లీ ముట్టడి నేపాధ్యంలో మాజీ సర్పంచ్ ల ముదస్తు అరెస్టులు




చెన్నూరు డిసెంబర్09(వుదయం ప్రతినిధి): చెన్నూరు డిసెంబర్ 09వుదయం :అసెంబ్లీ ముట్టడి కినిరసనగాసోమవారం చెన్నూరు కోటపల్లి మండలం మాజీ సర్పంచ్ లను ముదస్తు అరెస్టు చేసిన చెన్నూరు కోటపల్లి పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.అరెస్టు లతో ఉద్యమాలను ఆపలేరు అని అరెస్టు లు చేసుడు ప్రభుత్వం పిరికి పందాచర్య అని మాజీ సర్పంచ్ లు ఆవేదన వ్యక్తం చేశారు.

# యాసంగి పంటపై రైతులకు అవగాహన.



యాదాద్రి భువనగిరి/రాజపేట డిసెంబర్ 9 వుదయం ప్రతినిధి : రాజపేట మండలం బొందుగుల గ్రామంలో యాసంగి పంటపై రైతులకు సోమవారం అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారిని పద్మజ ఈ సందర్భంగా రైతులతో సమావేశం ఏర్పాటు చేసి పంటలపై ఆగాన కల్పించి వారి అనుమానాలను నివృత్తి చేశారు.

# ఈ నెలాఖరులోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నల్లగొండ డిసెంబర్ 09(వుదయం ప్రతినిధి): ఈ నెలాఖరులోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనపై సోమవారం ఆమె సంబంధిత జిల్లా, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని, నల్గొండ జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో 3 లక్షల ,60 వేల, 205 దరఖాస్తులు, పట్టణ ప్రాంతంలో 71626, మొత్తం 4,31,831 దరఖాస్తులు రావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ దరఖాస్తులన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన ఇందిరమ్మ ఇండ్ల ఇన్స్పెక్షన్ మొబైల్ యాప్ ద్వారా గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శిలు, మున్సిపాలిటీలలో వార్డు అధికారులు పరిశీలించాలని చెప్పారు. పంచాయతీ కార్యదర్శి,వార్డ్ అధికారులు లేనిచోట టీఎ లేదా ఇతర నియమించిన అధికారులు దరఖాస్తులను పరిశీలించాలని చెప్పారు. జిల్లాలోని 844 గ్రామపంచాయతీలు, 182 వార్డు పరిధిలలో పంచాయతీ సెక్రటరీలు, వార్డ్ ఆఫీసర్లు ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన కార్యక్రమాన్ని నెలాఖరులోపు పూర్తిచేయాలని చెప్పారు.ఇండ్ల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాలని, ఇందిరమ్మ కమిటీలు సైతం పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనను పరిశీలించవచ్చని తెలిపారు. దరఖాస్తుదారు బిపిఎల్ వర్గం , ప్రస్తుత నివాస గృహానికి సంబంధించిన పూర్తి వివరాలు, కులం,చిరునామా, అన్ని వివరాలతో పాటు, ప్రస్తుతం ఉన్న ఇంటి దగ్గర తీసుకున్న ఫోటో, ఇంటి పరిస్థితిపై లోపల,బయట ఫోటోలు,అలాగే కొత్తగా నిర్మించటలపెట్టిన స్థలం, దానికి సంబంధించిన పూర్తి వివరాలను మొబైల్ యాప్ లో అప్లోడ్ చేయాలని చెప్పారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ కు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జెడ్పి సి ఓ ప్రేమ్ కరణ్ రెడ్డి , ఈ డి ఎం దుర్గా రావ్, ఆర్డీవోలు,మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులు, సర్వేయర్లు, తదితరులు హాజరయ్యారు.

# కామ్రేడ్ మాదాల నారాయణస్వామి ఆశయాలను కొనసాగిద్దాం

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి. ఇదం పాక శ్రీశైలం**



కొత్తగూడ డిసెంబర్ 09(వుదయం ప్రతినిధి ):సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యుడు కామ్రేడ్ మాదాల నారాయణస్వామి గారి 12వ వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఐ న్యూ డెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో మాదాల నారాయణస్వామి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ కామ్రేడ్ మాదాల నారాయణస్వామి తన చిన్నతనం నుంచే విప్లవోద్యమంలో పనిచేస్తూ పీడిత ప్రజల విముక్తి కోసం కొనసాగిన గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో అగ్రభాగాన నిలిచి అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించి ప్రజల తరపున పార్లమెంటరీ ఎన్నికల్లో ఎన్నికై ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసిన త్యాగశీలి కామ్రేడ్ మాదాల నారాయణస్వామి అని అన్నారు.ఉద్యమ అవసరాల రీత్యా పార్లమెంటరీ సభ్యునిగా ఎన్నికైన తరువాత తన పదవిని వదిలేసి ఉద్యమాలలో ముందుకు సాగిన చరిత్ర తనకు ఉందని అదే క్రమంలో అనేక నిర్బంధాలను జైలు జీవితాలను అనుభవించి తన చివరి శ్వాస వరకు పీడిత ప్రజల పక్షాన నిలబడి పోరాడిన కామ్రేడ్ మాదాల నారాయణస్వామి గారి ఆశయాల కోసం ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు.ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కమిటీ నాయకులు యాదగిరి యుగంధర్, గజ్జి సోమన్న, ఈసం పావని, రమా, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇచ్చిన దేవత సోనియాగాంధీ

**: కాంగ్రెస్ రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్.**



యాదాద్రి భువనగిరి/రాజాపేట, డిసెంబర్ 9 వుదయం ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్ అన్నారు. సోమవారం రాజాపేట మండల కేంద్రంలో ఇందిరాగాంధీ విగ్రహం దగ్గర రాజపేట పట్టణ పార్టీ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ కన్నకళలు నెరవేర్చేందుకు సోనియా గాంధీ నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి సీట్ల పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో పేషంట్లకు పండ్ల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బుడిగ పెంటయ్య గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ విఠల్ నాయక్, సిల్వేరు బాల రాజు గౌడ్ నెమిల కేదారి గౌడ్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు రాంజీ నాయక్ చౌహన్, మండల నాయకులు పాండవుల బసవరాజు గౌడ్, చిమ్మి సత్యనారాయణ, రేణిగుంట గ్రామ శాఖ అధ్యక్షులు బొద్దుల నగేష్, రేగు సిద్ధులు, వైరాగ్యం చంద్రశేఖర్, నాగపురి భాస్కర్, గౌర భక్కయ్య, మహిళా మండల అధ్యక్షురాలు నాగారం రేణుక, విజయలక్ష్మి బాయి, ఉమా, విజయలక్ష్మి, జెల్ల బిక్షపతి, రంగ పాండు,

రామ్ రెడ్డి, సిద్ధులు,నమిల గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని సుధాకర్ గౌడ్, సుధాకర్, తిరుపతి, రంగ నరేష్, పొట్ట బత్తిని వెంకటేశం, రాజపేట మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్ల మహేష్ భాస్కర్, సిరిపంగ కరుణాకర్, ప్రశాంత్, అంకతి రమేష్, శ్రీను, కొత్తజాల తాజా మాజీ ఉపసర్పంచి పండరి, నరిశెట్టి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్‌లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

బోథ్, డిసెంబర్09(వుదయం ప్రతినిధి): పార్టీ కోసం పదవులను తృణ ప్రాయంగా త్యజించిన త్యాగమూర్తి సోనియా గాంధీ అని మాజీ మున్సిపల్ చైర్మన్ దిగంబర్ రావు పాటిల్ అన్నారు. ఆదిలాబాద్ లోని ప్రజాసేవ భవన్లో యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలలో ఆయన పాల్గొన్నారు. పెద్ద ఎత్తున హాజరైన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. పార్టీ నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి , రామ్ కుమార్, కొండూరు రవి, సోనీయా, తదితరులున్నారు

# మిత్రుడు కుటుంబానికి అండగా నిలిచిన చిన్ననాటి స్నేహితులు



శాయంపేట 09 (వుదయం ప్రతినిధి) శాయంపేట మండలం పెద్దకోడేపాక గ్రామానికి చెందిన బుట్టి లసవమ్మ అనారోగ్యంతో మృతిచెందగా లచ్చుమ్మ కుమారుడు చంద్రమౌళితో పదవ తరగతి (1996-97) చదువుకున్న చిన్ననాటి మిత్రులు సోమవారం రోజు మిత్రుని ఇంటికి వెళ్లి మిత్రుని తల్లి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి క్వింటల్ బియ్యం ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో శంకర్ ,కిరణ్ ,బిక్షపతి, శ్రీనివాస్, పి. శ్రీనివాస్, చెక్క ప్రసాద్, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**ప్రజావాణికి 39 ఫిర్యాదులు**

**జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు,**



నాగర్ కర్నూల్ డిసెంబర్ 09(వుదయం ప్రతినిధి) ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు అధికారులకు సూచించారు. నాగర్ కర్నూలు జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 39 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె నోటీసు మండల విద్యాధికారి లింగాల గారికి అందజేత



హైదరాబాద్, డిసెంబర్09వుదయం ప్రతినిధి): సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల విద్యాధికారికి సమ్మె నోటీస్ అందించడం జరిగింది. సమగ్ర శిక్ష ఉద్యోగులు గత సంవత్సరం సమ్మె చేసిన సమయంలో పిసిసి అధ్యక్షుని హెూదాలో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి గారు మీ యొక్క సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. సీఎం గారి హామీని నిలబెట్టుకోవాలని సమగ్ర శిక్ష రాష్ట్ర కమిటీ జేఏసీ పిలుపుమేరకు రేపటి నుంచి రాష్ట్ర స్థాయిలో సమగ్ర శిక్ష ఉద్యోగులందరూ సమ్మెలో పాల్గొనాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నావారు . కేజీబీవీ సిబ్బంది %బూ% శారద,పి జి సి ఆర్ టి లు,సి ఆర్ టి లు,ఎం ఆర్ సి సిబ్బంది సాయికిరణ్, శ్రీనివాసులు, కృష్ణయ్య, హరిలాల్, విష్ణు, రవి వర్మ, పాల్గొన్నారు.

# కరాటే కుంగ్ ఫు ఛాంపియన్షిప్ పోటీల్లో విద్యా భారతి పాఠశాల విద్యార్థుల ప్రతిభ



బెల్లంపల్లి, డిసెంబరు09 (వుదయం ప్రతినిధి) లక్షట్ పేట్ లో ఆదివారం నాడు (8న) జరిగిన నాలుగో స్టేట్ లెవెల్ ఓపెన్ టు ఆల్ స్టైల్ కరాటే కుంగ్ ఫు ఛాంపియన్షిప్ పోటీలలో తాండూరు మండలం విద్యా భారతి హై స్కూల్ కు చెందిన విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబర్చడం జరిగిందని

పాఠశాల కరస్పాండెంట్ సురభి శరత్ కుమార్, ప్రిన్సిపల్ సరోజిని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తొమ్మిదో కటాస్ విభాగంలో కోట లక్ష్మీ నిహారిక గోల్డ్ మెడల్,పదవ కటాస్ విభాగంలో పులగం నందిత గోల్డ్ మెడల్, పదమూడవ కటాస్ విభాగంలో కామని నక్షత్ర దీపిక గోల్డ్ మెడల్, పదకొండవ స్పారింగ్ విభాగంలో రాజ్ పురోహిత్ ధన రూప్ సింగ్ బ్రాంజ్ మెడల్, పన్నెండో స్పారింగ్ విభాగంలో సార్ల మోక్షిత్ గోల్డ్ మెడల్ ,కస్తూరి శివ చరణ్ బ్రాంజ్ మెడల్, పద మూడవ స్పారింగ్ విభాగంలో గంధశ్రీ విశ్వక్ తేజ్ కు గోల్డ్ మెడల్ సాధించారని, ఆయా విభాగాల్లో గెలుపొందిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ సురభి శరత్ కుమార్, ప్రిన్సిపల్ సరోజినీ, పీఈటీలు ఉపాధ్యాయులు, ప్రెసిడెంట్ చిరంజీవి, కరాటే మాస్టర్ సెక్రెటరీ రాజేష్ , ఇన్స్ట్రక్టర్ ఇప్ప శ్రావణి అభినందించారు.

# పాలకుర్తి నియోజకవర్గం వైద్యానికి మహర్దశ

## ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఝాన్సీ రెడ్డి



రాయపర్తి డిసెంబర్ 9 (వుదయం ప్రతినిధి ): ఏండ్లు గా ఎదురుచూస్తున్న ప్రజల మౌలిక సదుపాయాల ముఖ్యమైన వైద్యానికి నోచుకోక సరైన ఆసుపత్రులు లేకపోవడం, వున్న బెడ్ లు సరిపోక రోగులు పడుతున్న యాతనా ను చూసి రోగులు బెడ్లు దొరకక మహబూబాబాద్, వరంగల్ వైద్యానికి పోతున్న గత పాలకులు తమకు ఏమి పట్టనట్టు వ్యవహరిస్తూ ఎన్నికల హడావుడి హామీ లు ఇచ్చి ఆచరణ లో శూన్యం చూపించిన, గత బి ఆర్ ఎస్ నేతలు అదిగో తొర్రూరు కి 100పడకలు వచ్చింది అనేశారు కానీ నేటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే వున్న చందాగా వుంటే చూసి చలించి పోయినా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి వెంటనే ఆసుపత్రికి కావాల్సిన సదుపాయాలు అప్గ్రేడ్ కోసం

సోమవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజా నరసింహ ని కలిసి నియోజకవర్గంలో పెండింగ్లో వున్న సమస్యలని వివరించారు తమకు వెంటనే తొర్రూరు 100పడకలు పాలకుర్తి 50పడకలు ఏర్పాటు చేయాలని గతంలో (హామీకే పరిమితమైన) తొర్రూర్ 100 పడకల ఆసుపత్రిని పాలకుర్తి 50 పడకల ఆసుపత్రి కావాలని విజ్ఞప్తి చేయగా మంత్రి వెంటనే స్పందించి అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ వెంటనే పాలకుర్తి కి 50 పడకలు తొర్రూరు కి 100 పడకలు మంజూరు చేశారు. ఆచరణలోకి తెచ్చిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి నియోజకవర్గ కేంద్రంలో 50 పడకాల ఆసుపత్రి అనుమతులు మంజూరు.. చేశారు.

సానుకూలంగా స్పందించిన మంత్రి కి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# పేరుకే పెద్ద ఆసుపత్రి చిన్న రోగం వస్తే ప్రైవేట్ దవాఖాన కు పరుగులెత్తాలి



కమలాపూర్ డిసెంబర్ 9 (వుదయం ప్రతినిధి) హనంకొండ జిల్లా కమలాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ని మాజీ మంత్రివర్యులు ఈటల రాజేందర్ గారు గతంలో మంజూరు చేయడం జరిగింది. ఈ ఆసుపత్రి ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ నుంచి గత రెండు సంవత్సరాల క్రితం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా 30 పడకల ఆసుపత్రిగా అనుమతులు పొందింది అప్పటినుండి ఇప్పటివరకు రోజురోజుకి రోగుల సంఖ్య పెరుగుతున్న సరియైన డాక్టర్లు మాత్రం అందుబాటులో లేరు కేంద్ర ప్రభుత్వం కమ్యూనిటీ హెల్త్ కేర్ సెంటర్ కి అన్ని రకాల సదుపాయాలను ఎక్స్రే ఈసీజీ బ్లడ్ శాంపిల్ సంబంధించిన ల్యాబ్స్ అన్ని రకాల రోగనిర్ధారణకు సంబంధించిన యంత్రాలు పరికరాలు మరియు వివిధ ఆపరేషన్స్ కు సంబంధించిన పరికరాలు మరియు డెడ్ బాడీలను భద్రపరచడానికి రిఫ్రిజిరేటర్స్ పోస్టుమార్టం రూమ్స్ పరికరాలు అన్ని అందుబాటులో ఉన్నాయి కానీ వాటిని ఉపయోగించడానికి సరియైన వైద్యులు లేక ఈ పరికరాలన్నీ శిథిలావస్థకు చేరుకున్నాయి ఎంబిబిఎస్ చేసిన వైద్యులు డిప్యూటేషన్ మీద ఇతర హాస్పిటల్ నుంచి వచ్చి పోతున్నారు తప్ప ఈ కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పర్మినెంట్ గా చికిత్స చేసే వైద్యులు లేరు ప్రత్యేక నైపుణ్యం కలిగిన డాక్టర్లు (స్పెషలిస్ట్) అసలే అందుబాటులో లేరు ప్రజలు చిన్నచిన్న ఆరోగ్య సమస్యలకు కూడా సుదూర ప్రాంతాల్లో ఉన్న ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి ఎక్కువ మొత్తంలో దవఖాన ఖర్చులు చేసి అప్పుల పాలు అవుతున్న పరిస్థితులు చాలా ఉన్నాయి కావున ప్రభుత్వం వెంటనే స్పందించి వైద్యులను మరియు ప్రత్యేక వైద్య నిపుణులు ల్యాబ్ టెక్నీషియన్స్ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది లేని పక్షంలో కమలాపూర్ మండల ప్రజల తరపున పెద్ద ఎత్తున నిరసన మరియు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు

# పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**తెలంగాణ ప్రజల కలనేరేవేర్చిన తల్లి సోనియమ్మ**

**మాజీ ఎమ్మెల్యే మొలుగూరు బిక్షపతి**

**పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యాడ శ్రీనివాస్**





పరకాల, డిసెంబర్ 09(వుదయం జిల్లా ప్రతినిధి) : పరకాల పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ 79 వ జన్మదిన వేడుకలు సోమవారం రోజున కేక్ కట్ చేసి పాలభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల చిరకాల కోరిక ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చినందుకు, తెలంగాణ ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని తెలుపుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం కోసం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ఆరు గ్యారంటీల హామీ అమలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ తెలంగాణ అభివృద్ధికి పాటుపడుతుందని తెలిపారు. అనంతరం సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి,పరకాల మండల అధ్యక్షుడు కటుక్కురి దేవేందర్ రెడ్డి, నడికూడా మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్,మాజీ జడ్పీటీసీ పాడి కల్పనదేవి,మాజీ ఎంపీపీ ఒంటెరు రామ్మూర్తి,కౌన్సిలర్లు మడికొండ సంపత్, పసుల లావణ్య రమేష్ నలెల్ల జ్యోతి అనిల్ కుమార్, మార్క ఉమారఘుపతి,మీడియా ఇంచార్జ్ దార్న.వేణుగోపాల్, సమన్వయ కమిటీ సభ్యులు చిన్నల గోనాదు,ఎండి రంజాన్ అలీ, మడికొండ శ్రీనివాస్,ఎండి.జాఫర్ రిజివి,వెరుగు శ్రీశైలం,చందుపట్ల రాఘవరెడ్డి, వబ్బా శ్రీనివాస్,దుబాసి వెంకటస్వామి, ఉడుత సంపత్, బొమ్మకంటి చంద్రమౌళి, పసుల విజయ లక్కం వసంత దాట్ల కోమల కుక్కిరాల స్వాతి దామ రజని రుద్రమ్మ బండారి కృష్ణ, గౌటే రమేష్,వెల్దండ సురేష్ కుమార్,బొచ్చు శ్రీధర్,సోషల్ మీడియా ఇంచార్జ్ గడ్డం శివ, ఏకు బొబ్బిలి బొచ్చు జెమిని, మచ్చ సుమన్ తిరుపతి రావు మరియు పరకాల దుప్పటి రాజేష్ మండల తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



కమలాపూర్ డిసెంబర్ 9 (వుదయం ప్రతినిధి) హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ అధ్యక్షతన తెలంగాణ ఇచ్చిన తల్లి శ్రీమతి సోనియా గాంధీ గారి జన్మదిన వేడుకలను బస్టాండ్ కూడలి వద్ద కేక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఝాన్సీ రాణి మాట్లాడుతూ మందు తాగి దీక్ష చేసిన కేసీఆర్ తో తెలంగాణ రాలేదని పొన్నం ప్రభాకర్ గౌడ్ లాంటి నాయకులు సోనియాగాంధీని ఒప్పించి మెప్పించి తెలంగాణ తీసుకోవచ్చారని గుర్తుచేసారు తల్లి సోనియమ్మ లాబపేక్ష లేకుండా తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని చెప్పారు వచ్చిన తెలంగాణను కేసీఆర్ సర్వనాశనం చేశాడని కేసీఆర్ నాశనం చేసిన తెలంగాణను రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటినుండి ఒక్కొక్కటిగా అభివృద్ధి చేసుకుంటూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తున్నారని తెలిపారు . ఈ కార్యక్రమం లో మార్కెట్ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలసాని రమేష్ గౌడ్ మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుండపు చరణ్ పటేల్ పోడేటి బిక్షపతి బొల్లం రాజిరెడ్డి మాట్లా రవీందర్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



రాయపర్తి డిసెంబర్ 9 (వుదయం ప్రతినిధి ): మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఆరు దాశబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను,నెరవేర్చిన ఏఐసిసి అగ్రనేత శ్రీమతి సోనియా గాంధీ ???? వ జన్మదిన మహెూత్సవ వేడుకలను పార్టీ శ్రేణులతో కలిసి టపాసులు పేల్చి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం పాదాచారులకు ప్రయాణికులకు,స్థానిక ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీమతి సోనియాగాంధీ గారి సహకారంతోనే తెలంగాణ సాధించాం అని,తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇస్తే పార్టీకి నష్టం కలుగుతుందని తెలిసిన,దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తూ శ్రీమతి సోనియా గాంధీ గారు ఉక్కు సంకల్పంతోని ప్రత్యేక తెలంగాణ కాలను నెరవేర్చరని తెలిపారు,ప్రభుత్వం ఏర్పడిన స్వల్ప కాలంలోనే అనేక సంక్షేమ అభివృద్ధి చేపట్టిందని,రాబోయే మరికొద్ది రోజుల్లోనే మిగతా హామీలన్నీ నెరవేరుతాయని అన్నారు, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారి నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధి పథంలో ప్రయాణిస్తుందని, ప్రజా ప్రభుత్వం ఏర్పడి నేటికి సంవత్సరం పూర్తి కావడంతో ఓట్లేసి గెలిపించిన ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోతొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హామ్య నాయక్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట్ల బాబు, మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు వల్లపు కుమార్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి అఫ్రోజ్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోతు శ్రీనివాస్, మండల కిసాన్ సేల్ అధ్యక్షుడు చెరుకూరి నాగేశ్వరరావు, మండల నాయకులు రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఎస్ రెడ్డి శ్రీనివాసరెడ్డి, పెండ్లి మహేందర్ రెడ్డి , ఉల్లెంగల నర్సయ్య, గారే బిక్షపతి, మాజీ ఉప సర్పంచ్ మహమూద్, ఎండి ఉస్మాన్, కాంచనపల్లి వనజారాణి, మద్దెల వెంకటేశ్వర్లు, రాయపర్తి పట్టణ అధ్యక్షుడు మచ్చ రమేష్, నరేందర్ నాయక్, ప్రవీణ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బండి రాజేంద్రప్రసాద్, ఉబ్బని నవీన్, చెడుపాక రాజు, అనుబంధ సంఘాల నాయకులు మండల నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కరాటే కుంగ్ ఫు ఛాంపియన్షిప్ పోటీల్లో విద్యా భారతి పాఠశాల విద్యార్థుల ప్రతిభ

బెల్లంపల్లి, డిసెంబరు09 (వుదయం ప్రతినిధి) లక్షట్ పేట్ లో ఆదివారం నాడు (8న) జరిగిన నాలుగో స్టేట్ లెవెల్ ఓపెన్ టు ఆల్ స్టైల్ కరాటే కుంగ్ ఫు ఛాంపియన్షిప్ పోటీలలో తాండూరు మండలం విద్యా భారతి హై స్కూల్ కు చెందిన విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబర్చడం జరిగిందని

పాఠశాల కరస్పాండెంట్ సురభి శరత్ కుమార్, ప్రిన్సిపల్ సరోజిని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తొమ్మిదో కటాస్ విభాగంలో కోట లక్ష్మీ నిహారిక గోల్డ్ మెడల్,పదవ కటాస్ విభాగంలో పులగం నందిత గోల్డ్ మెడల్, పదమూడవ కటాస్ విభాగంలో కామని నక్షత్ర దీపిక గోల్డ్ మెడల్, పదకొండవ స్పారింగ్ విభాగంలో రాజ్ పురోహిత్ ధన రూప్ సింగ్ బ్రాంజ్ మెడల్, పన్నెండో స్పారింగ్ విభాగంలో సార్ల మోక్షిత్ గోల్డ్ మెడల్ ,కస్తూరి శివ చరణ్ బ్రాంజ్ మెడల్, పద మూడవ స్పారింగ్ విభాగంలో గంధశ్రీ విశ్వక్ తేజ్ కు గోల్డ్ మెడల్ సాధించారని, ఆయా విభాగాల్లో గెలుపొందిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ సురభి శరత్ కుమార్, ప్రిన్సిపల్ సరోజినీ, పీఈటీలు ఉపాధ్యాయులు, ప్రెసిడెంట్ చిరంజీవి, కరాటే మాస్టర్ సెక్రెటరీ రాజేష్ , ఇన్స్ట్రక్టర్ ఇప్ప శ్రావణి అభినందించారు.



# సైబర్ మోసాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

**– నవభారత్ నిర్మాన్ యువసేన అద్యక్షుడు మెట్టుశ్రీధర్**



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు టౌన్ డిసెంబర్09(వుదయం ప్రతినిధి): సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి దురాశకుపోతే నష్టపోవడం ఖాయంనవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్

సైబర్ మోసాలపట్ల అప్రమత్తంగా ఉండాలని నవభారత్ నిర్మాన్ యువసేన అద్యక్షుడు మెట్టుశ్రీధర్ ఒక ప్రకటణలో కోరారు కరోణాలాంటి ప్రాణాంతక వైరస్ తో ప్రపంచం పోరాడి గెలిచినా సైబర్ నేరగాల్లతో ఒడిపోతున్నామని మెట్టుశ్రీధర్ ఆవేదన వ్యక్తం చేశారు అనవసరమైన లింకులపై క్లిక్ చేయవద్దని మరియి అత్యశకు పోవడం వల్ల కూడా అనేకమంది ప్రజలు తమ డబ్బుని సైబర్ నేరగాల్ల చేతుల్లో మోసపొయి పోగుట్టుకుంటున్నారని నిరక్షరాస్యులకంటే అక్షరాస్యులు ఎక్కువగా మోసపొవడం భాధకరమని మెట్టుశ్రీధర్ అన్నారు అపరిచిత వ్యక్తులనుండి మెసేజులు ఫొన్ కాల్సు వచ్చినా లింకులు వచ్చినా అప్రమత్తంగా ఉండాలని అవగాహణ మరియు జాగ్రత్తతో ని వీటిని నివారించగలమని ప్రతీ ఒక్కరు సైబర్ మోసాలపట్ల అవగాహణ పెంచుకుని ఇతరులకు అవగాహన కల్పించాలని మెట్టుశ్రీధర్ కోరడం జరిగింది

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

♦ తడిసిన పంటలకు మద్దతు ధర చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేయాలి
♦ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి,
♦ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి డిమాండ్



బెల్లంపల్లి, డిసెంబరు09 (వుదయం ప్రతినిధి) అకాల వర్షాలతో వరి పత్తి పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని, తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి డిమాండు చేశారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో రైతుల వరి ధాన్యం, పత్తి పంట పూర్తిగా నష్టం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కన్నేపల్లి మండలంలోని ముత్తాపూర్, నెన్నెల, బెల్లంపల్లి మండలంలోని పేర్కపల్లి గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, వరి కళ్ళాలను సందర్శించి తడిసిన పంటలను పరిశీలించారు. అకాల వర్షాలతో నష్టపోయిన పంటలను ఇప్పటి వరకు ఎంఎల్ఏ కానీ, అధికారులు రాలేదని ఎవరూ తమ గోడును పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన చెందారు. ఈ సందర్భంగా శ్రీదేవీ, ఏమాజి మాట్లాడుతూ రైతుల కోసం వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం అని, ప్రతి గింజా రైతుల వద్ద నుండి కొనుగోలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క గింజ కూడా కొనుగోలు చేయలేదని విమర్శించారు. కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగులు, పాలిథిన్ కవర్లు ఏర్పాటు చేయలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటనలకే తప్ప చేతల్లో చూపించడం లేదని విమర్శించారు. తడిసిన పత్తిని, ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎంఎల్ఏ గడ్డం వినోద్ స్థానికంగా ఉండకుండా రైతుల బాధలు పట్టించుకోవడం లేదన్నారు. రైతులను నిర్లక్ష్యం చేస్తే బిజెపి వారి కోసం పోరాటం చేస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి గోవర్ధన్, మండల అధ్యక్షులు బేరే రామయ్య యాదవ్, మాజీ సర్పంచ్ పుల్లూరు రాజయ్య, బిజెపి సీనియర్ నాయకులు అజ్మీరా శ్రీనివాస్, మహిళా మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి కమల, రైతులు పాల్గొన్నారు.

## బజరంగ్ దళ్ ఆద్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు టౌన్, డిసెంబర్09(వుదయం ప్రతినిధి): పటాన్చెరు ప్రఖండలోని మంజీరా రామలింగేశ్వర మందిరంలో బజరంగ్ దళ్ ఆద్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీర ధర్మజ పీఠ స్వామివారు వక్తగా హాజరయ్యి హిందువుల్లో చైతన్యం కోసం ఉపదేశాన్నిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ, బజరంగ్ దళ్ జిల్లా సహ సంయోజక్ మనోజ్, ప్రఖండా ప్రాముఖ్ శిరీష్, సహ ప్రాముఖ్ సూరజ్, బండ్లగుడ ప్రాముఖ్ రాకేష్, విద్యార్థి విభాగ్ అక్షయ్, గోపి, గోరాక్ష సాయి తేజ, బజరంగ్ దళ్ కమిటీ సభ్యులతో పాటు శేషాద్రి, బెజుగం శ్రీనివాస్, జగన్ రెడ్డి, రవి, మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పోలీస్ కమీషనర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన పరకాల ఏసీపీ




పరకాల, డిసెంబర్ 09(వుదయం ప్రతినిధి) : వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పరకాల నూతన ఏసీపీ బాధ్యతలు చేపట్టిన సి. సతీష్ బాబు సోమవారం వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూను కమిషనర్ కార్యాలయములో మర్యాదపూర్వకంగా కలుసుకొని పూల మొక్కను అందజేశారు. ప్రజలు పోలీసులపై ఉన్న నమ్మకానికి తగ్గట్టుగానే నీతి నిజాయితీతో ప్రజలకు సేవలందించాలని పోలీస్ కమిషనర్ నూతన ఏసీపీకి సూచించారు.

## ఉరుకొండ మండలంలో మాజీ సర్పంచ్లకు ముందస్తుగా అరెస్టు




ఊర్కొండ డిసెంబర్09(వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంఈరోజు మాజీ సర్పంచ్లు పెండింగ్ బిల్లుల కోసం అసెంబ్లీ ముట్టడి కి పిలుపు మేరకు ముందు BRS పార్టీ ఊర్కొండ మండలం సర్పంచులను అరెస్టు చేయడం జరిగింది ఊర్కొండ సర్పంచ్ కొమ్ము రాజయ్య గుండ్లగుంటపల్లి సర్పంచ్ మొందెళ్ల ఆంజనేయులు బాల్య లోక్య తండా సర్పంచ్ శ్రీను తిమ్మనపల్లి సర్పంచ్ సుదర్శన్ ఊర్కొండ డిప్యూటీ సర్పంచ్ నారాయణ

## సీఎం కప్ క్రీడల పోటీ లు



[illegible] డిసెంబర్09(వుదయం ప్రతినిధి): ప్రజాపాలన ప్రజా విజయోత్సవంలో భాగంగా ఈ నెల 10,11,12వ తేదిలలో మండలములో సీఎం కప్పు క్రీడ పోటీలు గురించి సమన్వయ సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ ఇట్టి క్రీడ పోటీలు 10తేది ఉదయం 9:00 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ప్రారంభం అవుతాయని, మండలములోని గ్రామాలలో జరిగిన క్రీడ పోటీలలో సెలెక్ట్ అయిన బాల, బాలికలు అందరు సమయమునకు అందరు తప్పకుండా హాజరు కావాల్సిందిగా కోరారు .అన్ని సౌకర్యాలు సమకూర్చుకొని విజయవంతం చేయవలసిందిగా కోరడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో అనిల్ కుమార్, జూనియర్ కాలేజీ ప్రధానోపాధ్యాయులు, ఎం పి ఓ అఫ్జల్, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పిడి లు పి ఈ టి లు పాల్గొనడం జరిగినది.

## మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించాలని వినతి

చొప్పదండి, డిసెంబర్09(వుదయం ప్రతినిధి): తిమ్మాపూర్ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గత మూడు సంవత్సరాలుగా నిర్మించిన మహనీయులు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలు ఆవిష్కరించాలని రాజకీయ ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.

# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం కోసం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్09(వుదయం ప్రతినిధి) ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యతనిస్తూ, అన్ని శాఖల జిల్లా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో కలిసి నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించడంపై దృష్టి సారించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజల నుండి వచ్చిన 25 దరఖాస్తులను స్వీకరించి పరిష్కరానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం చాలా ముఖ్యమని, ప్రతి శాఖలో ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి, సమస్యల పరిష్కారానికి సమయానుకూలంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారం తర్వాత దరఖాస్తుదారునికి సమాచారం అందించాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందని స్పష్టం చేశారు.రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి సంబంధించిన దరఖాస్తులు పరిష్కరించిన వెంటనే ప్రజావాణి వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డిఓ మంగిలాల్, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



అందోల్ డిసెంబర్09(వుదయం ప్రతినిధి): , ఘనంగా సోనియాగాంధీ నాయకురాలు జన్మదిన వేడుకలు మెదక్ జిల్లా అల్లాదుర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద వట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మీ శేషారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది.సోమవారం అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అండ్ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ ఆదేశానుసారం అల్లాదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల శేషారెడ్డి ఆధ్వర్యంలో అల్లాదుర్గం మండలంలోని పలు గ్రామాల సీఎం రిలీఫ్ ఫండ్ 9,57,500 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో వట్టిపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల శేషారెడ్డి , ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బసన్న గారి బలరాం , సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సుభాష్ రావు యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ మహేష్ అందోల్ యూత్ మాజీ అధ్యక్షుడు శశి రెడ్డి , ఉపాధ్యక్షుడు బేతయ్య సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్ , శ్రీనివాస్ రెడ్డి , శ్రీశైలం సదానందం అంజా గౌడ్ సాయిబాబా షరీఫ్ ఇమ్రాన్ ఆమీర్ చక్రపాణి రవి పంతులు చెన్నప్ప మల్లయ్య శీను రాములు నాగరాజు విటల్ , కలీం శ్రీశైలం బాల్య నాయక్ , సత్యనారాయణ నాయకుడు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు.



వరంగల్ వెస్ట్ , డిసెంబర్ 9(వుదయం విలేకరి). తెలంగాణ ప్రధాత సోనియమ్మ.కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్తూర్పు కోట లోతెలంగాణ ప్రధాత, మాజీ అఖిల భారత కాంగ్రేస్ అధ్యక్షురాలు సోనియా గాందీ జన్మదిన వేడుకలు 37వ డివిజన్ కాంగ్రేస్ అధ్యక్షులు బోయిని దూడయ్య అధ్యక్షతన తూర్పు కోట హనుమాన్ సెంటలో కేక్ కట్ చేసి, పండ్లు పంపిని చేసి ఘనంగా నిర్వహించడం. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిధులుగా స్థానిక కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ పాల్గొని కెక్ కట్ చేసి అనంతరం కార్యకర్తలను, నాయకులను ఉదేషించి మాట్లాడుతూ నాడు తెలంగాణ పోరాటం చూసి యుపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిన ప్రధాత అని 60ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ తల్లి సోనియమ్మ అని ఆమెకు తెలంగాణ ప్రజలు ఋణపడి ఉంటారని, ప్రజల ఆశీర్వాదం తో సోనియా గాంధీ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకొని ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ ముఖ్య నాయకులు బెడదా వీరన్న, సంగరాబోయిన చందర్, బోలుగోడు శ్రీనివాస్, రాణి, ఆరసం రాంబాబు,కర్ణాకర్,గడ్డం రాజు, శిరబోయిన గిరి, దేవేందర్,సుధాకర్, రాజు, రాజమల్లు,అరుణ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి అందజేత



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు టౌన్ ,ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఆపన్న హస్తం అందిస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జెపి కాలనీకి చెందిన గంగాధర్ రెడ్డి కుమారుడు సాయి కిరణ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో మెరుగైన చికిత్స కోసం స్థానిక ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. బాలుడు చికిత్స కోసం మంజూరైన 2 లక్షల 50వేల రూపాయల విలువైన ఎల్ఓసి అనుమతి పత్రాన్ని సోమవారం ఎంఎల్ఏ జిఎంఆర్ బాలుడు తండ్రికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా పాలన అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు యాదగిరి యాదవ్, దేవానంద్, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచులు అంతిరెడ్డి, భాస్కర్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం మండల పంచాయతీ కార్యదర్శులు సంఘం అధ్యక్షుడిగా ధారావత్ రాజ్ కుమార్.



బయ్యారం డిసెంబర్09(వుదయం ప్రతినిధి): బయ్యారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో విజయలక్ష్మి అధ్యక్షతన ఎంపీఓ చంద్రమోహన్ ఆధ్వర్యంలో బయ్యారం మండల పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది.అధ్యక్షులుగా దారావత్ రాజ్ కుమార్,గౌరవ అధ్యక్షులుగా బానోత్ శ్రీధర్,జనరల్ సెక్రటరీ బానోత్ నరేష్,కోశాధికారి వట్టం సురేందర్,ఉపాధ్యక్షురాలు లావుడ్య పావని,ఉపాధ్యక్షులు సర్పపాక వేణు,గౌరవ సలహాదారులుగా మాలోత్ మోతిలాల్, జనగాం రామస్వామి,నౌరాక్ అలీ,డోలి రమేష్,రఫీ,ఈసీ మెంబెర్స్, తదితరులు పాల్గొన్నారు.

## సోనియా గాంధీ జన్మదినము సందర్భంగా అన్నదానం చేసిన దైద రవీందర్



నకిరేకల్ డిసెంబర్ 09(వుదయం ప్రతినిధి ): నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని వృద్ధాశ్రమంలో సోమవారం నాడు తెలంగాణ ఇచ్చిన తల్లి అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించి వృద్దులకు ,అన్నదాన కార్యక్రమం నిర్వహించి పండ్లు పంపిణీ చేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, వృద్ధాశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు పోకిరిలకు జైలు శిక్ష అడిషనల్ ఎస్పిసిహెచ్ రామేశ్వర్



నాగర్ కర్నూల్ డిసెంబర్ 09(వుదయం ప్రతినిధి) రెండు రోజుల క్రితం బిజినపల్లి మండల కేంద్రంలో స్కూల్ అమ్మాయిలను వేధిస్తున్న పోకిరిలపై షీ టీంకు ఫిర్యాదు చేయగా నాగర్ కర్నూల్ షీ టీం ఇంచార్జ్ విజయలక్ష్మి సిబ్బంది వెంకటయ్యలు ఇద్దరూ యువకులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని కేసు నమోదు చేయగా స్పెషల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ సెకండ్ క్లాస్ న్యాయమూర్తి ఆ ఇద్దరి యువకులకు ఏడు రోజుల జైలు శిక్ష 2000 రూపాయల జరిమానా విధించినట్లు జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్ రామేశ్వర్ సోమవారం నాడు ఒక ప్రకటనలు తెలిపారు. జిల్లాలో ఎవరైనా అమ్మాయిల ను ఈవ్ టీజింగ్ కు పాల్పడినట్లు తెలిస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# తెలంగాణ తల్లి

సమ్మక్క సారక్కల ప్రతి రూపం
చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆమె
తల్లి చీర ఒడిన హరిత అన్నం పొట్లం
కుడి చేయి అందించే అభయ నేస్తం
ఆమె ఎడమ చేతిలో ధాన్య గొలుసులు
తల్లి బంగారు అంచు చీరల సంపదలు
అవ్వ అరుణ వర్ణ జాకెట్టు ప్రగతికే మెట్టు
ముక్కు పుడక తెచ్చే తల్లికి అందం
తల్లి చెవి కమ్మలు చైతన్యానికే చిహ్నాలు
ఆకుపచ్చ మట్టి గాజుల ఆనంద గలగలలు
ఎర్ర గాజులు ఉద్యమ ఘంటారావాలు
స్వర్ణ హారాలు సౌభాగ్యాల సొగసులు
ఎర్రని బొట్టు సూర్యోదయానికే గుర్తు
తల్లి చిరునవ్వు దీవెనలు నెలవు
లక్ష్మి సరస్వతి దుర్గల సమ్మిళితం
ఆమె ప్రశాంత నేత్రాలు శీతల జల్లులు
అమ్మ కాళ్ల మట్టెలు నేలను ముద్దాడే నేస్తాలు
తల్లి నెత్తిన కేశాలు మల్లెలకే తావులు
ఆమే కదా మా ఇంటి ఆడ బిడ్డ ప్రతిరూపం
ఆమే కదా మా గృహ దేవత నమూనా
తెలంగాణ తల్లి ఇంటింట వెలసిన దేవత
ఆమె అరచేయి సంపద నిండిన గుమ్ములు !

మధుపాళీ

# స్వరాష్ట్ర కలను సాకారం చేసిన సోనియా గాంధీ

## – కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి



శాయంపేట,తేది:09 (వుదయం ప్రతినిధి)కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర కలను సాకారం చేశారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. సోమవారం సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా మండలకేంద్రంలో స్థానిక నాయకులతో కలసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసుకుని, స్థానికులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్ర ఏర్పాటులో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తెలంగాణ ఏర్పాటు చేశారని, తెలంగాణ ప్రజల కోరిక కోసం ఆంధ్ర ప్రదేశ్ లో పార్టీనీ త్యాగం చేశారని అభిప్రాయపడ్డారు. సోనియమ్మ దీవెనలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన విజయవంతంగా సాగుతుందని అన్నారు. ఈ వేడుకలలో మాజీ జడ్పీటీసీ చల్లా చక్రపాణి, పరకాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ మారపెల్లి బుజ్జన్న, నాయకులు చిందం రవి, మారపల్లి కట్టయ్య, నిమ్మల రమేష్, చింతల రవిపాల్, మారపల్లి రాజేందర్, మోత్కూరి భాస్కర్, మామిడిపల్లి సాంబయ్య పల్లెబోయిన రాజు గొర్రె కుమారస్వామితదితరులు పాల్గొన్నారు.బి

# విద్య ద్వారానే ఉన్నత శిఖరాల అధిరోహణ సాధ్యం

## ఎంఈఓ సలీం షరీఫ్



కోదాడ టౌన్ డిసెంబర్ 9(వుదయం) విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్ అన్నారు. సోమవారం పట్టణంలోని బాయ్స్ హై స్కూల్ లో జిల్లా సైన్స్ అధికారి దేవరాజు ఆధ్వర్యంలో మండల స్థాయి బయో సైన్సు టాలెంట్ టెస్ట్ ను నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులకు మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఈఓ సలీం షరీఫ్ మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు.విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని చిన్ననాటి నుంచి లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధన కొరకు నిరంతరం కృషి చేయాలి అన్నారు. టాలెంట్ టెస్టులు విద్యార్థులు పోటీ పరీక్షలు రాయడానికి నైపుణ్య సామర్థ్యాలు పెంచుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. ఇంగ్లీష్ మీడియం విభాగంలో రేఖ శ్రీ ప్రథమ, నరేందర్ ద్వితీయ,తెలుగు మీడియం లో ప్రథమ నవ్య,సుబ్బలక్ష్మి ద్వితీయ స్థానల్లో నిలిచారు. ఈ నెల 18న సూర్యాపేట జిల్లా స్థాయిలో జరిగే బయో సైన్సు టాలెంట్ టెస్ట్ లో ఈ విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి, రాజు కె .అశోక్ గౌడ్, హేమలత, రాణి, కొండా వెంకన్న, రాపర్తి రామ నరసయ్య, ధనలక్ష్మి, బిందులత, వీర బ్రహ్మాచారి, చిన్నప్ప, ముక్తార్, బడుగుల సైదులు, జానకిరామ్ , ఎస్కే ఖాజా మియా ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రుణమాఫీ చేయాలని ప్రజావాణిలో పిర్యాదు



బెల్లంపల్లి, డిసెంబరు09 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీ తమకు వర్తింపజేయాలని జిల్లాలోని పలు మండలాలకు చెందిన రైతులు సోమవారం మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షలలోపు ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పడంతో తామంతా రెండు లక్షల రూపాయల పైనున్న క్రాప్ లోన్ డబ్బులను బ్యాంకులో కట్టమని అయినప్పటికీ తమకు రుణమాఫీ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి రుణమాఫీ చేయాలని రైతులు విజ్ఞప్తి చేశారు. శనిగారపు వెంకటేష్, పెరుమాండ్ల భాస్కర్ గౌడ్, బీమా లింగయ్య, సత్యరెడ్డి తదితరులు ప్రజా వాణిలో పిర్యాదు చేసినవారిలో ఉన్నారు.

# నూతన కానిస్టేబుల్ లకు పోలీస్ స్టేషన్ ల వారీగా కేటాయింపు

## విధుల నియామక పత్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

## శిక్షణలో నేర్చుకున్న అంశాలు వృత్తిరీత్యా అమలుపరచాలి జిల్లా ఎస్పి



నల్లగొండ డిసెంబర్ 09(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పోలీసు రిక్రూట్మెంట్ నందు ఉద్యోగం పొంది 9 నెలల శిక్షణ పూర్తి చేసుకొని జిల్లాకు వచ్చిన 290 మంది నూతన సివిల్ కానిస్టేబుల్స్ కు పోలీసు స్టేషన్ల వారీగా విధుల నియామక పత్రాలను అందించారు. నియామక పత్రాలు పొందిన నూతన కానిస్టేబుల్ లకు ఎస్పీ గారు శుభాకాంక్షలు తెలిపి మాట్లాడుతూ సమాజంలో పోలీసు విధులు అనేవి చాలా ప్రత్యేకమైనవి, విధుల నిర్వర్తించే సమయంలో సమాజం దృష్టి పోలీసు పై ఉంటుంది కావున చక్కని యూనిఫాం లో క్రమశిక్షణతో, బాధ్యతగా తమకు అప్పగించిన విధులు నిర్వర్తించాలని అన్నారు.వివిధ సమస్యలతో పోలీసు స్టేషన్ కు వచ్చే బాధితులకు క్షేత్రస్థాయిలో పరిశీలించి వారికి న్యాయం జరిగే విధంగా ధైర్యం, భరోసా కల్పించి పోలీస్ శాఖ ప్రతిష్ఠను పెంచుతూ తెలంగాణ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కోరారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను వృత్తి రీత్యా అమలుపరుస్తూ, క్రమశిక్షణతో ఉంటూ విధులు నిర్వర్తించాలి, సమయానికి విధులకు చేరుకోవాలి, ఏదైనా సమస్య ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఎలాంటి విధులైనా నిర్వర్తించే విధంగా మానసిక దృఢత్వంతో, ఆత్మవిశ్వాసంతో ఉండాలి, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవాలి అన్నారు. విధులతో పాటుగా మీ యొక్క ఆరోగ్యం కాపాడుకోవాలని ప్రతి రోజూ వ్యాయామం,క్రీడలు లాంటి వాటిని దినచర్యలో ఒక భాగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం నందు అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఏ ఆర్ డీఎస్పీ శ్రీనివాస్, ఆర్ఐలు సంతోష్, శ్రీను,సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



కల్వకుర్తి డిసెంబర్ 9 (తెలంగాణ ప్రధాత కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం వెల్దండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా సోనియా గాంధీ పేరుతో ప్రత్యేకంగా తయారు చేసిన కేకును కట్ చేసి కాంగ్రెస్ నాయకులు ఒకరికొకరు తినిపించుకొని సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు తెలంగాణ ప్రజల చిరకాల కోరిక ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయడం తెలంగాణ ప్రజలు ఇప్పటికీ రుణపడి ఉంటారని అందుకే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు అధికారంలోకి తెచ్చారని పేర్కొన్నారు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, పర్వత్ రెడ్డి, మట్ట వెంకటయ్య గౌడ్,, రషీద్,, శేఖర్, పుల్లయ్య,, నారాయణ, భరత్ గౌడ్,, శ్రీనివాస్ యాదవ్, ఎర్ర శీను, నాగేష్ గౌడ్,, ముదిగొండ రమేష్, కృపానందం, కి ష్టాలు , రమేష్, తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ప్రజా దర్బార్ లో ఫిర్యాదులు వెల్లువ

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా
వు దయం ప్రతినిధి బోడపాటి వరప్రసాద్



రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ నిర్వహించిన ప్రజా దర్బారులో వైసిపి ప్రభుత్వ ఆయాంలో ఆగడాలపై ఫిర్యాదులు వెలువత్తాయిఅప్పటి ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి బినామీలుగా ఉండి.. ఆయన అరాచకాలకు తొత్తులగా వ్యవహరిస్తూ.. టీడీపీ కార్యాలయంపై దాడితో పాటు రౌడీయిజం, సెటిల్ మెంట్లు, భూ ఆక్రమణలు, కబ్జాలు, సంతకాల ఫోర్జరీలు, అక్రమ రిజిస్ట్రేషన్లు, బినామీల పేరుతో బ్యాంకులకు కుచ్చు టోపిలతో పాటు అనేక మోసాలకు పాల్పడిన నిమ్మగడ్డ బ్రాహ్మణి, తోడెటి బెంజిమెన్, తోడెటి విజయ్ కుమార్, చిలువూరి జయరాజు, చిలువూరి జాన్, దొండపాటి ప్రభాకర్, గొడ్డళ్ల రామారావు, పిండ్రాల పుల్లయ్య లపై చర్యలు తీసుకోవాలని నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లో మంత్రి వాసంశెట్టి సుభాష్, హౌసింగ్ బోర్డు చైర్మన్ బత్తుల తాతయ్యబాబు కు గన్నవరం నియోజకవర్గానికి చెందిన బొడ్డు విజయ్ కుమార్, హరీష్ తదితరులు ఫిర్యాదు చేశారు. అర్జీ స్వీకరించిన నేతలు అధికారులతో విచారించి చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.్న తాము టీడీపీ సానుకూల పరుమలనే కక్షతో తమ పొలాన్ని కబ్జా చేసేందకు కుట్ర చేసి తమపై అక్రమ కేసులు పెట్టి మాజీ ఎమ్మెల్యే సాయి ప్రతాప్ రెడ్డి, బాలనాగిరెడ్డి అనుచరులు నాగరాజు, ఉరుకుందప్పలు తమను వేధిస్తున్నారని కర్నూలు జిల్లా ఆదోని మండలం పెద్ద తుంబలం గ్రామానికి చెందిన మహదేవప్ప నేతల ముందు వాపోయాడు.్న తిరుపతి జిల్లా రేణిగుంటకు చెందిన లీలావతి, పలువురు బాధితులు విజ్ఞప్తి చేస్తూ.. టీటీడీ, రైల్వేలో ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసి తమ వద్ద రూ. కోటి ముప్పై లక్షలు కృష్ణమూర్తి అతని భార్య కొట్టేశారని.. వారిపై చర్యలు తీసుకొని తమకు డబ్బులు ఇప్పించాలని వారు నేతల ముందు మొరపెట్టుకున్నారు.్న తిరుపతి జిల్లా రేణిగుంట మండలం కరకంబాడి పంచాయితీ తారకానగర్ కు చెందిన కె. సంపూర్ణమ్మ విజ్ఞప్తి చేస్తూ.. తాను పది సంవత్సరాల నుండి ఉంటూ.. ఇంటిపన్ను కరెంట్ బిల్లు కటుకుంటున్న ఇంటిని వైసీపీ నేతలు కూల్చేస్తామని బెదిరిస్తున్నారని..

తన ఇంటికి పట్టా మంజూరు చేసి తనను బెదిరిస్తున్న వైసీపీ నేతలను శిక్షించాలని ఆమె గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేసింద్ని తనకు రావాసిన డబ్బులు ఇప్పించవలసిందిగా పోలీసులను అభ్యర్థిస్తే.. తన దగ్గర డ్బుబుల తీసుకున్న వ్యక్తి వెనుక వైసీపీ నేతలు ఉన్నారని వారితో వెళ్లి మాట్లాడుకోవాలని పోలీసులు తమకు చెబుతున్నారని.. కడప జిల్లా పులివెందులకు చెందిన పకృద్దీన్ నేతలకు తెలియజేశాడు. చంద్రగిరి గ్రామానికి చెందిన కుమర్ బాబు నుండి తనకు రావాల్సిన డబ్బులు రూ. 2,00,000 వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.్న దివ్యాంగులైమన తమకు 2017 లో చిట్వేలి మండలం గట్టుమీదపల్లి వద్ద ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలాలను ఇప్పటికి చూపించలేదని.. తమకు కేటాయించిన ఇంటి స్థలాలను తమకు అప్పగించి తమ సొంత ఇంటి అవస్థలను తొలగించాలని అన్నమయ్య జిల్లా చిట్వేలి మండం తిమ్మాయపాలెంకు చెందిన పలువురు దివ్యాంగులు విజ్ఞప్తి చేశారు.్న గుంటూరు జిల్లా వట్టి చెరుకూరు మండలం కొర్నెపాడు గ్రామానికి చెందిన పలువురు రైతులు విజ్ఞప్తి చేస్తూ. వర్షం నీరు బయటకు వెళ్లకుండా మట్టి కట్టలు అడ్డం వేయడంతో తమ పొలాలు మునిగి ఇబ్బంది పడుతున్నామని.. నల్లూరి నాగేశ్వరరావు, సింగయ్యలపై చర్యలు తీసుకొని వర్షపు నీటితో పంట పొలాలు మునగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.్న కడప జిల్లా వెంపల్లె మండలానికి చెందిన సింగిరెడ్డి రామమునిరెడ్డి విజ్ఞప్తి చేస్తూ.. గత వైసీపీ ప్రభుత్వంలో జి ఎన్ ఎస్ ఎస్ ప్రాజెక్ట్ కింద తమ పొలం నుండి తాగునీటి పైపు లైన్ వెళ్లిందని.. దానికి తమకు రావాల్సిన పరిహారాన్ని వైసీపీ నేతలు తమకు రాకుండా అడ్డుకున్నారని.. తమకు రావాల్సిన పరిహారం ఇప్పించాలని విజ్ఞప్తి చేశాడు.

# గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ



నల్లగొండ డిసెంబర్ 09(వుదయం ప్రతినిధి): ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# దశాబ్దాల కలను నిజం చేసిన గొప్ప నాయకురాలు సోనియాగాంధీ

## మండల పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి



సంగెం డిసెంబర్09(వుదయం ప్రతినిధి): దశాబ్దాల కలను నిజం చేసిన గొప్ప నాయకురాలు సోనియా గాంధీ అని తెలంగాణ ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిన తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియాగాంధీ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి ఆధ్వర్యంలో సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ 60 ఏళ్ల పోరాటాన్ని నాలుగు కోట్ల ప్రజల ఆంక్షలు నెరవేర్చి, దశాబ్దాల కలను నిజం చేసిన గొప్ప నాయకురాలు సోనియా గాంధీ అని అన్నారు. సోనియా గాంధీకి ఆర్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాహుల్ గాంధీ, సోనియాగాంధీ నాయకత్వంలో శాసనసభ ఎన్నికలవేళ ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలుకు కట్టుబడి ఉంటుందని అన్నారు. ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి జనగాం రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టిపల్లి రమేష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు అచ్చ నాగరాజు, మండల సమన్వయ కమిటీ మెంబర్ ఆగపాటి రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుగులోతు రమేష్ నాయక్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండేటి రాజు, మండల సీనియర్ నాయకులు పులి సాంబయ్య, మహిళ అధ్యక్షురాలు బిక్కిరెడ్డి సంధ్యరాణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కవిత, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు గుండేటి శ్రీకర్, సంగెం గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండేటి రాజేష్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు కాగితాల జగన్నాథ చారి, ఆగపాటి రామకృష్ణ, బీసీ సెల్ అధ్యక్షులు గోపతి రాజు, మండల సీనియర్ నాయకులు విలాసాగరం వెంకటేశ్వర్లు, ఎస్టీ సెల్ అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, బీసీ సెల్ గ్రామ అధ్యక్షులు తాటికొండ శ్రావణ్, మండల సీనియర్ నాయకులు నరసింహ నాయక్, మాజీ ఎంపీపీ బొమ్మల కట్టయ్య, కుంటపల్లి గ్రామ అధ్యక్షులు పెంతల ప్రతాప్ రెడ్డి, కుంటపెల్లి గ్రామ అధ్యక్షులు, కవటి రాజు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు..కందాల సమరం రెడ్డి:



తుంగతుర్తి/ శాలిగౌరారం, డిసెంబర్ 9, (వుదయం ప్రతినిధి): సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని శాలిగౌరారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమరం రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీకి తెలంగాణ ప్రజలు రుణపడి ఉన్నారని అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉన్నత పాఠశాలలో అరటి పండ్లను పంపిణీ చేశారు. ఈ జన్మదిన వేడుకలలో ప్యాక్స్ చైర్మన్ తాళ్లురిమురళి, గూని వెంకటయ్య, వల్లాల మాజీ సర్పంచ్ షేక్ ఇంతియాజ్ ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బోడ అరుణ్, మండలం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నూక చంద్రకాంత్ యాదవ్, తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కార్యదర్శి వేముల గోపీనాథ్, మాదారం గ్రామ శాఖ అధ్యక్షుడు తోటకూరి పరుశురాముడు, ఇటుకులపాడు గ్రామ శాఖ అధ్యక్షుడు నాగరాజు , మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కట్టగూరి సురేందర్ రెడ్డి, బండమీది రమేష్ ,బందేలా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా బంద్

తుంగతుర్తి/ శాలిగౌరారం, డిసెంబర్ 9, (వుదయం ప్రతినిధి): నేడు అనగ(మంగళవారం) రోజు శాలిగౌరారం మండల కేంద్రంలోని విద్యుత్ ఉప కేంద్రములో మరమత్తులు చేయుచున్నందున ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు వంగమర్తి సబ్ స్టేషన్కు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కావున ఈసబ్ స్టేషన్ పరిధిలోని వంగమర్తి, మాదారం, చిత్తలూరు, ఇటుకులపహాడ్ గ్రామాలలో విద్యుత్ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించవల్సిందిగా ట్రాన్స్కో ఏఈ శ్రీధర్ తెలియజేశారు.

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

నిర్మల్, డిసెంబర్09(వుదయం ప్రతినిధి): అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ జాన్సన్ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం జన్నారంలోని మార్కెట్ కమిటీ ఆవరణలో అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. అకాల వర్షంతో ధాన్యం కొట్టుకుపోవడంతో రైతులకు నష్టం వాటిల్లిందని అన్నారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**-పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో కేక్ కటింగ్**



రామకృష్ణాపూర్/డిసెంబర్ 09(వుదయం ప్రతినిధి)రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలను పార్టీ కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సోనియా గాంధీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు. సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజారంజక పాలననే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలైన 6 గ్యారెంటీలను ప్రభుత్వం అమలుపరుస్తుందని వెల్లడించారు. ఇందిరమ్మ రాజ్య స్థాపనకు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ జన్మదిన వేడుకల కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య, క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్పర్సన్ జంగం కళ, పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహంకాళి శ్రీనివాస్ గాండ్ల సమ్మయ్య,నాయకులు నీలం శ్రీనివాస్ గౌడ్, పలిగిరి కనకరాజు, లాడెన్, మారుపెల్లి రాజయ్య,బానేష్, పుల్లూరు కళ్యాణ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన సిపిఐఎం బృందం



భద్రాచలం నియోజకవర్గం డిసెంబర్09(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో అవినీతి రాజ్యమేలుతూ నాసిరకంగా నిర్మిస్తున్నారని నిర్మాణాలు పూర్తి కాకుండానే హడావుడిగా అధికారులు పంపిణీ సిద్ధం చేయడం సరైనది కాదని గ్రామసభ ద్వారా నిజమైన లబ్ధిదారులను గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయింపు చేయాలని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఏ ఏం సి కాలనీలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు పాత్రికేయ బృందంతో కలిసి పరిశీలించిన పార్టీ బృందం నాసిరకంతో ఇండ్లు నిర్మించిన ఫలితంగా పగుళ్లకు గురై బీటలు వారిన గోడలను, కుంగిపోయిన ఫ్లోర్లను మీడియాకి చూపించారు. ఈ సందర్భంగా మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే జిల్లా స్థాయి అధికారులు వచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించాలని కోరారు. డబుల్ బెడ్ రూమ్ ల వద్ద కరెంటు మీటర్లు గాని బోరు గాని లేవని ఇవి గతంలోనే చోరీకి గురి అయినాయని అధికారులు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ నేటికీ ఆ సమస్య పరిష్కరించలేదని నీళ్లు లేక కరెంటు లేకుండా లబ్ధిదారులు ఎలా ఉంటారని ప్రశ్నించారు. 110 ఇల్లు పూర్తి అయిన వెంటనే లబ్ధిదారుల ఎంపిక కూడా పూర్తయిందని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందని పంచాయతీ పరిధిలో గ్రామసభ పెట్టి లబ్ధిదారులు ఎంపిక చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇండ్ల నిర్మాణం నాశిరకం లబ్ధిదారులు ఎంపికలు అవినీతిమయం స్పష్టంగా కనబడుతుందని ఆయన ఆరోపించారు. డబుల్ బెడ్ రూమ్ లో జరుగుతున్న ఈ అవినీతి అక్రమాలపై సిపిఐఎం ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరాటానికి దిగుతామని హెచ్చరించారు.

అదేవిధంగా 2017 వ సంవత్సరంలో ఎమ్మెల్యే సున్నం రాజయ్య హయాంలో ఇచ్చిన 250 ఇండ్లకు నేటికీ అధికారులు లబ్ధిదారుల పేరు మీద పట్టాలు ఇవ్వలేదని వెంటనే వారికి పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం గంగ, ఎర్రంశెట్టి వెంకట రామారావు, పారేల్లి సంతోష్ కుమార్,పట్టణ కమిటీ సభ్యులు ఉస్తెల జ్యోతి, కుంజ శ్రీనివాస్, ఎన్ నాగరాజు ధనకొండ రాఘవయ్య , ఎస్.అజయ్ కుమార్ ఛాట్ల శ్రీనివాస్ డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సతీష్ బాబు మాజీ వార్డ్ మెంబర్ మడెం లక్ష్మి స్థానిక నాయకులు కుంజా విజయ,సున్నం ప్రవీణ్ ,సాగరిక తదితరులు పాల్గొన్నారు.

# ఐటీసీ మిషన్ సునెహ్రా కళ్ సంస్థ చేతల మీదగా సామూహిక శ్రీమంతంవేడుకలు



వినపాక నియోజకవర్గం డిసెంబర్09(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బుర్గంపహాడ్ మండలం గౌతపురం అంగన్వాడి సెంటర్లో సారపాక ఐటిసిసంస్థ కు అనుసంధానంగా ఉన్నటువంటి మిషన్ సునెహ్రా కళ్ (ఐ జి డి) స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో గర్భిణి స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమంనిర్వహించారు.

వారికి నూతన వస్త్రాలు అందించారు, ఆరు నెలలు నిండినటువంటి చిన్నపిల్లలకు అన్న ప్రసన్న కార్యక్రమం చేసి చిన్న పిల్లలకు బొమ్మలు, ఉగ్గు తినుటకు గిన్నె లు అందించారు. ఈ కార్యక్రమం ఇలా జరిపించినటువంటి ఐటీసీ అనుసంధానం ఐ జి డి సంస్థకు గర్భిణీ స్త్రీలు బాలింత తల్లులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంస్థ వారు మరిన్ని మంచి కార్యక్రమాలు చేసి ప్రజలు ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐ జి డి.( ఎన్ జి ఓ) డిస్ట్రిక్ ప్రాజెక్టు హెడ్ అనిల్ అండ్ ఫీల్డ్ కోఆర్డినేటర్ ప్రమీల ప్రశాంతి భారత్ . అంగన్వాడి సెంటర్ టీచర్ అంగన్వాడి సూపర్వైజర్ శకుబాయి. ఏఎన్ఎం. ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# సోనియా గాంధీ తోనే తెలంగాణ రాష్ట్ర కళ సాకారం

**ధర్మపురిలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు**



ధర్మపురి డిసెంబర్ 09(వుదయం విలేకరి): సోనియా గాంధీ తోనే ప్రత్యేక తెలంగా ణ రాష్ట్ర కల సాకారం అయ్యిందని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. సోమవారం సోనియా గాంధీ 77 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించు కొని ధర్మపురి మండల,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యం లో స్థానిక నంది కూడలి వద్ద నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సంధ ర్భంగా వారు మాట్లాడుతూ 1969 నుండి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమాలు జరుగుతున్నా ఇక్కడి నీళ్ళు నిదులు నియామకాల కోసం విద్యార్థుల బలిదానాలు కాకూడదని తలంచి ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కోసం పార్టీ విచ్చిన్నమవు తుందని తెలిసినా అమరుల త్యాగాల ను గుర్తెరిగి తెలంగాణా రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని గుర్తు చేశారు. సోనియా గాంధీ లేకుంటే 4 కోట్ల తెలంగాణ ప్రజల కల నెరవేరేది కాదని అన్నారు. ఈ కార్యక్ర మంలో నాయకులువేముల.రాజేష్,చిపిరిశెట్టి.రాజేష్, [illegible] కాంగ్రెస్ నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న స్థానికులు



కోదాడ టౌన్ డిసెంబర్ 9(వుదయం) కోదాడ పట్టణంలోని 22వ వార్డులో నిరుపేద కుటుంబానికి చెందిన పోలిమెట్ల పాపారావు, నిర్మల దంపతులు ఎన్నో ఏండ్లుగా అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. ప్రమాదవశాత్తు ఇంట్లో విద్యుత్ షాక్ సర్క్యూట్ తో గృహోపకరణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. దిక్కుతోచని స్థితిలో ఉన్న బాధిత కుటుంబానికి వార్డులో ఉన్న స్థానికులు అంతా కలిసి మానవతా దృక్పథంతో 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు. ఆపదలో ఉన్న కుటుంబాన్ని ఆదుకునేందుకు దాతలు ముందుకు వచ్చి సహాయ, సహకారాలు అందించాలని పలువురు కోరారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో భాగం కోటయ్య, చందా నరసయ్య,చంద్రశేఖర్ రెడ్డి,పత్తిపాక జనార్ధన్ వర్మ,కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి,మొరపురెడ్డి చలమ రెడ్డి, సాపాటి గోపి రెడ్డి, బోధ సత్యనారాయణ రెడ్డి, నట్టె౦ వెంకట్రావు, ద్ నాల కొండయ్య, త్రిపురనేని సుబ్బారావు,వెలిశాల పురుషోత్తం కుమార్,దేవి రెడ్డి వెంకట్ రెడ్డి,పత్తిపాక శైలజ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం మహాసభల కోసం వేతనం విరాళం

నర్సాపూర్, డిసెంబర్09(వుదయం ప్రతినిధి): మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట మండల కేంద్రానికి చెందిన ఆశా కార్యకర్త తన సగం వేతనాన్ని సిపిఎం రాష్ట్ర నాలుగో మహాసభలు విజయవంతం కోసం సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలోకి రానివ్వకుండ అడ్డుకోవడం అప్రజాస్వామికం

జడ్చర్ల, డిసెంబర్09(వుదయం ప్రతినిధి): మాజీ సర్పంచ్ ల అక్రమ అరెస్టులను మరియు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీలోకి రానివ్వకుండ అడ్డుకోవడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, పిఏసిఏసి చేర్మెన్ ములకల కనకరాజు అన్నారు. సోమవారం సిద్ధిపేట జిల్లా చిన్నకోడూరులోని అంబేద్కర్ సర్కిల్ వద్ద బీఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడానికి రేవంత్ రెడ్డి మొగ్గు చూపడం లేదన్నారు.

# వనం .రాజు ముదిరాజ్ కుటుంబానికి 35 వేల ఆర్థిక సహాయం అందించిన మెపా సభ్యులు.

## ఆపదలో మెపా అండగా ఉంటుంది డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్.



భూపాలపల్లి డిసెంబర్09(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరుకొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన వనం .రాజు ముదిరాజ్ఎలక్ట్రికల్ పని నిమిత్తం ములుగు వెళుతుండగా గట్టమ్మ దేవాలయం దగ్గర జాతీయ రహదారి 163 పై రోడ్డు ప్రమాదంలో రాజు ముదిరాజ్ మృతి చెందాడు ఈ విషయం తెలుసుకున్నముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ ఆదేశాల మేరకు ఆన్లైన్ ద్వారా 35 వేల రూపాయలు సేకరించి తన కుటుంబ సభ్యులు భార్య స్వప్న ఇద్దరు పిల్లలు కూతురు అక్షిత కుమారుడు సౌమిత్ లను పరామర్శించి సహాయాన్ని మెపా కమిటీ ద్వారా వారికి అందించారు. అనంతరం డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ.. మెపా చేస్తున్న ప్రతి కార్యక్రమం ముదిరాజుల ఐక్యత కొరకు, యువతి,యువకుల కొరకు,జాతి సమగ్రతను కాపాడేందుకు ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఏర్పడిందని దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ జిల్లా అధ్యక్షులు పుట్ట తిరుపతి ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి కౌటం రమేష్ ముదిరాజ్,సభ్యులు కొత్తగట్టు కృష్ణస్వామి ముదిరాజ్,తాళ్ల రవి ముదిరాజ్ సోషల్ మీడియా ఇన్చార్జి, ముదిరాజ్ మహాసభ జిల్లా యువత విభాగం ఉపాధ్యక్షులు జోడు ప్రదీప్ ముదిరాజ్,గణపురం మండల ముదిరాజ్ మహాసభ యువత, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు పెండ్యాల వెంకటేష్ ముదిరాజ్, గ్రామ కమిటీ పెద్దలు నిమ్మల రాజు,బొమ్మ తిరుపతి,వనం పోశాలు,పుట్ట ఎల్ల స్వామి,కనుకుంట్ల రాజేష్,పల్లెబోయిన నవీన్,నిమ్మల శంకర్,నెల్లి వేణుతదితర ముదిరాజు నాయకులు పాల్గొన్నారు.

# బయ్యారంలో సోనియమ్మ జన్మదిన వేడుకలు



పినపాక నియోజకవర్గం డిసెంబర్09(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలో తెలంగాణ ప్రజా పాలనలో ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లుతున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి సంక్షేమమే తన రెండు కళ్ళుగా ముందుకు సాగుతున్నారని.. పినపాక మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం అన్నారు. డిసెంబర్ 9 సోమవారం తెలంగాణ తల్లి సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకొని, బయ్యారం క్రాస్ రోడ్ లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో ఆయన సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన కాంగ్రెస్ నేతలతో కలిసి తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను అలపించి, తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను, ప్రజాపాలన దినోత్సవాలను ఒకేరోజు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రెండు లక్ష రుణమాఫీ, ఒకే ఏడాదిలో 60 వేల ఉద్యోగుల భర్తీ, ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, రాష్ట్రంలోని ప్రతి ఇంటికి 2 యూనిట్ల ఉచిత కరెంట్ పథకాలతో దేశంలోనే తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. నిజమైన తెలంగాణ తల్లి అంటే సోనియా గాంధీనేనని అన్నారు. రానున్న పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో నూటికి నూరు శాతం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం ఆయన సోనియా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, పాలాభిషేకం నిర్వహించి, కేక్ కట్ చేసి కాంగ్రెస్ శ్రేణులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొంబతిని శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి జెక్క వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ అధ్యక్షులు జాడి రాంబాబు, మైనార్టీ సెల్ అధ్యక్షులు మదర్ సాహెబ్, గీద సాయిబాబు, గౌంది రాధ, గంగిరెడ్డి వెంకట్ రెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పాయం సమ్మక్క, తోలేం అర్జున్, యాలం బుజ్జిబాబు, బోడ లక్ష్మణ్ రావ్, జక్కుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ రంగస్థల కళాకారులు టీవీ , సినీ నటులు ఎం.డి జమా వారి సతీమణి కి ఘనంగా సన్మానం

ఖమ్మం డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి): భక్త రామదాసు కళాక్షేత్రంలో ఘంటసాల 102వ శతజయంతి సందర్భంగా స్వర సుధ మ్యూజిక్ యూనిట్ వారు నిర్వహించిన ఓహో మేఘమాల సినీ సంగీత విభావరి కార్యక్రమంలో ప్రముఖ రంగస్థల కళాకారులు టీవీ , సినీ నటులు , ఎన్నో సంవత్సరాల నుంచి కళా రంగంలో సేవలు అందిస్తూ... నటుడిగా కీర్తి గడించిన శ్రీ ఎం.డి జమా వారి సతీమణిని ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా "స్వర సుధ" ముఖ్య సలహాదారులు సుజనహిత డాక్టర్ శ్రీమతి వనం కృష్ణవేణి మాట్లాడుతూ ఎండి.జమా కళారంగానికి అందించిన సేవలు గురించి వారి అద్భుతమైన నటన గురించి కొనియాడారు . సంస్థ అధ్యక్షులు శ్రీ కొమర్రాజు మాధవరావు , ఉపాధ్యక్షులు వి.వి రెడ్డి , గౌరవాధ్యక్షులు శ్రీపారుపల్లి సురేష్ , వ్యాఖ్యాత జి రవీందర్ , విద్యాసాగర్ , పి.జే వినయ్ కుమార్ , పిన్నెల్లి యాదగిరి మరియు కళారంగా ప్రముఖులు మాట్లాడుతూ ఎం.డి జమా యొక్క కళా నైపుణ్యాన్ని గురించి వివరించారు . ఈ వేదికపై వారిని సన్మానించుకోవడం మాకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు .

# తహశీల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



పినపాక నియోజకవర్గం డిసెంబర్09(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపినపాక మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన జానంపేట గ్రామానికి చెందిన సింహాద్రి మనోజ్ సోమవారం మండల తహశీల్దార్ అద్దంకి నరేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ను శాలువాతో కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సింహాద్రి మనోజ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, పార్టీ నాయకులు చిట్టిమళ్ళ సతీష్, పూనెం.వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన విజయోత్సవాలలో పాల్గొన్న మేయర్...



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 9,(వుదయం ప్రతినిధి ),ప్రజా పాలన విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా చివరి రోజు సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలాగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా కమిషనర్ సాబేర్ అలి, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి నిజాంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన తెలంగాణ రైజింగ్ ప్రజాపాలన విజయోత్సవం కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు మొక్కలు పెంచడం, వాటి పరిరక్షణ, పర్యావరణం పట్ల అవగాహన, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వంటి అంశాలను తెలియజేస్తూ భవిష్యత్ లో ఉన్నత చదువులను, ఉన్నత స్థాయిలకు ఎదిగి తెలంగాణ ఖ్యాతిని పెంపొందించాలని సూచించారు. అనంతరం పలు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు, ఆయా విభాగాలలో ఉత్తమ సేవలు అందించిన మున్సిపల్ కార్మికులకు అవార్డులను మేయర్ చేతుల మీదుగా కమిషనర్, ప్రజాప్రతినిధులతో కలిసి అందజేశారు. జెడ్పిహెచ్ఎస్ నుండి భవ్యాస్ ఆనందం వరకు విద్యార్థులతో కలిసి 2కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, ఆవుల ప్రసన్న జగదీష్ యాదవ్, మండల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఎంవీవీ రామకృష్ణ, హెడ్ మాస్టర్ రఘునాథ్, ఉపాధ్యాయులు, ఎన్ఎంసి ఆయా విభాగాల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు...



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 9,(వుదయం ప్రతినిధి ),ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 125 డివిజన్ గాజులరామారం చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర కేకేసి వైస్ చైర్మన్ గంగుల అంజలి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలు పరిశుద్ధ కార్మికుల చీరాల పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి పరిశుద్ధ కార్మికులకు చీరలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు డా. అవిజె జేమ్స్, డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్, పండరి రావు, సంతోష్ ముదిరాజ్, శ్రీధర్ రెడ్డి, ఈశ్వర్, బల్ రెడ్డి, అజయ్, నరేందర్ రెడ్డి, వేణు గౌడ్, శ్రీనివాస్ గుప్తా, బుచ్చి రెడ్డి, అనిల్ రెడ్డి, రహీమ్, ఖలీమ్, గఫ్ఫార్, అనిల్, అరుణ్, మహిళ కాంగ్రెస్ నాయకురాలు లలిత ఫారీన్ ఖాన్, శ్యామల, శ్రీలత, శైలజ, శరధ, వెంకటలక్ష్మి, లతా, అశ్విని, కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.




# బిజినెస్





## ప్రపంచంలోనే అతిపెద్ద గోల్డ్‌బార్

ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు కడ్డీ (గోల్డ్ బార్)ని దుబాయిలో ఆవిష్కరించారు. 300.12 కిలోల బరువు ఉన్న ఈ కడ్డీ ధర రూ.211 కోట్లుగా తయారీదారులు పేర్కొన్నారు. ఎమిరేట్స్ మింటింగ్ ఫ్యాక్టరీ ఎల్ఎల్‌సి తయారు చేసిన ఈ గోల్డ్‌బార్‌ను దుబాయి సౌక్స్ టెన్షన్‌లో శనివారం ప్రదర్శించారు. ప్రపంచంలోనే అత్యధిక బరువున్న బంగారు కడ్డీగా ఈ గోల్డ్ బార్‌ను గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకుంది. గతంలో అత్యధిక బరువున్న (250కిలోలు) బంగారు కడ్డీని తయారు చేసిన రికార్డు జపాన్ పేరిట ఉండేది. తాజాగా 300 కిలోల గోల్డ్ బార్‌ను తయారుచేసి దుబారు ఆ రికార్డును బద్దలుకొట్టింది. స్వచ్ఛమైన బంగారంతో ఈ భారీ కడ్డీని తయారు చేయడానికి దాదాపు పది గంటల సమయం పట్టిందని ఎమిరేట్స్ మింటింగ్ ఫ్యాక్టరీ ఎల్ఎల్‌సి డిప్యూటీ జనరల్ మేనేజర్ మహమ్మద్ ఖర్సా తెలిపారు. '300 కిలోల గోల్డ్ బార్‌ను తయారు చేయడానికి 8-10 గంటల సమయం పట్టింది. బంగారు కడ్డీని నిర్ణీత ప్రమాణాల ప్రకారం తయారు చేశాం. మేము తయారు చేసింది 300 కిలోల బంగారు కడ్డీ అని నిర్ధరించుకోవడానికి ప్రతిదీ కచ్చితంగా డాక్యుమెంట్ చేశాం. వాటినే గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌కు పంపించాం. బంగారు కడ్డీ విలువ సుమారు 25 మిలియన్ డాలర్లు (93 మిలియన్ యుఎఇ దిర్హామ్‌లు ఉటుంది)' అని ఖర్సా తెలిపారు. ఈ బంగారు కడ్డీని మింటింగ్ ఫ్యాక్టరీ దుకాణం వెలుపల గాజు పెట్టెలో ప్రదర్శనకు ఉంచారు. దీన్ని చూసేందుకు సందర్శకులు పోటెత్తారు. అనేక మంది సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు. భారత్‌లో బంగారం, వెండి ధరలు స్థిరంగా ఉన్నాయి. శనివారం 10 గ్రాముల బంగారం ధర రూ. 78,520 ఉండగా, ఆదివారం నాటికి రూ.30 తగ్గి రూ.78,490కి చేరుకుంది. కిలో వెండి ధర శనివారం రూ.92,978 ఉండగా, ఆదివారం నాటికి అంతే మొత్తంలో ఉంది.

# అమాంతం పెరిగిపోతున్న ధరలు

## ఆందోళనకరంగా టమాటో, ఆలు రేట్లు

'ఏం కొనేటట్టు లేదు ఏం తినేటట్టు లేదు ధరలిట్టా పెరుగుతుంటే..' పాట గుర్తుంది కదా! దేశ వ్యాప్తంగా ప్రస్తుతం అదే పరిస్థితి నెలకొంది. నిత్యావసర వస్తువులతో పాటు కూరగాయల ధరలు భారీగా పెరుగుతుండటంతో ప్రజల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతోంది. గడిచిన నవంబర్ నెలలో శాఖహార భోజనం ప్లేట్ వ్యయం 7 శాతం పెరిగినట్టు క్రిసిల్ రీసెర్చ్ వెల్లడించింది. ప్రజానీకం విస్తృతంగా వినియోగించే టమాట, ఆలు ధరలు పెరగడమే దీనికి ప్రధాన కారణమని తెలిపింది. మొత్తం భోజనంలో వీటి వాటా 26 శాతంగా ఉంది. మరోవైపు చికెన్ రేట్లు పెరగడం వల్ల మాంసహార భోజనం ధర కూడా పెరిగింది. మాంసహారం ప్లేట్ ధర 2 శాతం పెరిగినట్లు క్రిసిల్ తేల్చింది. గడిచిన నెలలో టమాటో ధరలు 35 శాతం పెరిగి కిలో రూ.53కి చేరింది, గత ఏడాది ఇదే నెలలో కిలో ధర రూ.40గా ఉంది. నవంబర్‌లో ఆలు ధరలు 50 శాతం ఎగిసి కిలోకు రూ.37గా నమోదయ్యాయి. 2023 ఇదే నెలలో రూ.25కే కిలో లభించాయి. పంజాబ్, ఉత్తరప్రదేశ్, గుజరాత్‌లో ఆలు దిగుబడి తగ్గిపోవడమే దీనికి ప్రధాన కారణమని క్రిసిల్ పేర్కొంది. బంగాళాదుంప సరఫరాలో 20 శాతం తగ్గుదల చోటు చేసుకుందని పేర్కొంది. ఏడాదికేడాదితో పోల్చితే పప్పుల ధరలు కూడా 10 శాతం పెరిగాయి. వంట నూనెల ధరలు 13 శాతం ఎగిశాయి. అధిక దిగుమతి సుంకాలు, పండుగలు, వివాహాల నుండి సీజనల్ డిమాండ్ కారణంగా చమురు ధర పెరిగింది. అధిక ధరల పట్ల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) గవర్నర్ శక్తికాంత దాస్ కూడా ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. డిసెంబర్ 4 నుంచి మూడు రోజుల పాటు సాగిన ఆర్‌బిఐ



ద్రవ్య పరపతి విధాన సమీక్షా అనంతరం ఆయన ద్రవ్యోల్బణం హెచ్చుగా ఉన్నందునే వడ్డీ రేట్లను తగ్గించలేకపోయామన్నారు. ముఖ్యంగా టమాట, బంగాళదుంప ధరలు పెరిగాయని ఆయన అంగీకరించారు. ఏడాదికేడాదితో పోల్చితే వీటి ధరలు వరుసగా 35 శాతం, 50 శాతం పెరగడంతో ద్రవ్యోల్బణం 14 నెలల గరిష్ట స్థాయికి ఎగిసిందన్నారు. దీంతో కీలక వడ్డీ రేట్లను 6.5 శాతంగానే కొనసాగించాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. 2024-25లో ద్రవ్యోల్బణ అంచనాలను 4.5 శాతం నుంచి 4.8 శాతానికి పెంచుతున్నట్లు ఆయన చెప్పాఉ. అక్టోబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం సూచీ 6.21 శాతానికి చేరిన విషయం తెలిసిందే. ఇది ఆర్‌బిఐ నియంత్రిత లక్ష్యం కంటే ఎక్కువ.

# బిలియనీర్స్ ఏ భారత్

శ్రీమంతులు అడ్డాగా భారత్ మారిపోతున్నది. ప్రతియేటా దేశవ్యాప్తంగా బిలియనీర్ల గణనీయంగా పెరుగుతున్నారు. ప్రస్తుత సంవత్సరానికిగాను భారత్‌లో 185 మంది ఆగర్భ శ్రీమంతులు ఉన్నట్లు యూబీఎస్ తన నివేదికలో వెల్లడించింది. అంతక్రితం ఏడాదితో పోలిస్తే సంపన్నవర్గాలు 21 శాతం మంది పెరిగారని, వీరి మొత్తం సంపద 905.6 బిలియన్ డాలర్లు లేదా రూ.75.19 లక్షల కోట్ల స్థాయిలో ఉన్నదని పేర్కొంది. నికరంగా వీరి సంపద 42 శాతం ఎగబాకిందని తెలిపింది. ప్రపంచ దేశాల శ్రీమంతుల జాబితాలో భారత్ మూడో స్థానంలో ఉన్నదని వెల్లడించింది. 835 మందితో అమెరికా తొలిస్థానంలో నిలువగా, ఆ తర్వాతి స్థానంలో చైనా 427 మంది ఉన్నట్లు యూబీఎస్ తన తాజా బిలియనీర్ల నివేదికలో తెలిపింది. ప్రస్తుత సంవత్సరంలో కొత్తగా 32 మంది బిలియనీర్ల జాబితాలోకి చేరారని తెలిపింది. 2015 నుంచి శ్రీమంతుల




సంఖ్య 123 శాతం చొప్పున పెరగడం విశేషం. కుటుంబ వ్యాపారాలు వారీ సంపద పెరగడానికి కీలక పాత్ర పోషించిందని, ముఖ్యంగా భారత్‌లో ఇంచుమించు అన్ని వ్యాపారాల్లో కుటుంబ బిజినెస్‌లు అధికంగా ఉన్నాయని వెల్లడించింది. అగ్రగామి దేశాలైన అమెరికా, భారత్‌లో బిలియనీర్లు పెరుగుతుండగా, అదే చైనాలో మాత్రం తగ్గుముఖం పడుతున్నారు. చైనాలో కుబేరుల సంఖ్య 93 మంది తగ్గారని నివేదిక పేర్కొంది. మొత్తం సంపద 1.8 ట్రిలియన్ డాలర్ల నుంచి 1.4 ట్రిలియన్ డాలర్లకు పడిపోయింది. కానీ, అమెరికాలో బిలియనీర్ల సంపద 4.6 ట్రిలియన్ డాలర్ల నుంచి 5.8 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నది. మరోవైపు, 2015లో అంతర్జాతీయంగా 1,757 మంది బిలియనీర్లు ఉండగా, ప్రస్తుతం వీరి సంఖ్య 2,682కి చేరుకున్నారు. మొత్తంగా వీరి సంపద 6.3 ట్రిలియన్ డాలర్ల నుంచి 14 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నది. 2015 నుంచి 2020 వరకు బిలియనీర్ల సంపద 10 శాతం పెరగగా, 2020 నుంచి ఒక్క శాతానికి పరిమితమైందని తెలిపింది. గడిచిన పదేండ్లలో టెక్ బిలియనీర్లు భారీగా సంపదను సృష్టించారని, 2015లో 788.9 బిలియన్ డాలర్లుగా ఉన్న వీరి సంపద, 2024 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నది. ముఖ్యంగా కృత్రిమ మేధస్సు, ఫిన్‌టెక్, 3డీ ప్రింటింగ్, రోబోటిక్స్ వంటి విభాగాలు దూసుకుపోవడం వీరికి కలిసొచ్చింది.

# 42గంటలు ప్రయాణించాల్సిన రైలు..

## మూడేళ్లకు స్టేషన్ చేరింది..




ఈ రైలు గమ్యస్థానానికి చేరుకునేలోపే అదృశ్యమైంది. ఎటు వెళ్లిందో.. ఎక్కడ మిస్సింగ్ అయిందో తెలియదు. 42 గంటల్లో గమ్యస్థానానికి చేరాల్సిన రైలు.. రావడానికి మూడేళ్లు పట్టింది. ఇంతకీ అదేంటంటే.. సాధారణంగా ఓ రైలు పది లేదా పదిహేను నిమిషాలు ఆలస్యమవుతుంది. లేదా మరేదైనా కారణంగా ఒక రోజు ఆలస్యం కావచ్చు. కానీ ఇక్కడ 42 గంటల్లో చేరాల్సిన ఓ రైలు..

సరిగ్గా 3 సంవత్సరాలుకు చేరుకుంది. భారతీయ రైల్వే చరిత్రలో ఇది అత్యంత ఆలస్యమైన రైలుగా రికార్డు సృష్టించింది. 2014వ సంవత్సరం నవంబర్‌లో విశాఖపట్నం నుంచి బయల్దేరిన ఈ రైలు ఉత్తరప్రదేశ్‌లోని బస్తీ స్టేషన్‌కి చేరుకోవడానికి మూడున్నరేళ్లు పట్టింది. 1,400 కిలోమీటర్ల దూరాన్ని పూర్తి చేయడానికి కేవలం 42 గంటల 13 నిమిషాల ప్రయాణం పడుతుంది. కానీ ఈ రైలు ఆలస్యానికి కారణం.. రైలులో 14 లక్షల రూపాయల విలువైన 1,361 ఎరువుల ప్యాకెట్లు ఉన్నాయి. వీటిని వ్యాపారవేత్త రామచంద్ర గుప్తా డెలివరీ కోసం బుక్ చేసుకున్నారు. అయితే 2014 నవంబర్‌లో అనుకున్న విధంగా రైలు గమ్యస్థానానికి చేరుకోలేదు. దీంతో అనుమానమొచ్చి గుప్తా.. రైల్వే అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా.. ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రైలు ఎక్కడుందా అనే జాడ కూడా ఎవ్వరికీ తెలియలేదు. ఇలా ఇన్వెస్టిగేషన్ కొన్నేళు సాగింది. అన్ని వైపుల నుంచి పోలీసులు దర్యాప్తు కూడా చేశారు. ఇన్ని జరిగిన తర్వాత సరిగ్గా మూడున్నరేళ్ల తర్వాత రైలు 2018 జూలైలో బస్తీ స్టేషన్‌కు చేరుకుంది. అప్పటికి ఎరువు పనికిరాకుండా పోయింది. విచారణ జరిగినప్పటికీ, రైలు ఎందుకు ఆలస్యమైంది, ఎలా అదృశ్యమైంది అనే దానిపై స్పష్టత లేదు. కాగా, ఈ సంఘటన భారతీయ రైల్వే చరిత్రలో అత్యంత షాక్‌తో కూడుకున్నది. ఈ ఘటన రైల్వే వ్యవస్థలోని సవాళ్లను హైలైట్ చేసింది.

# ఐఫోన్ లవర్స్‌కు గుడ్‌న్యూస్..

మార్కెట్‌లో ఆపిల్ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉన్నది. ముఖ్యంగా ఐఫోన్లకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం గ్లోబల్ మార్కెట్‌లో మొబైల్ కంపెనీలు ఫోల్డబుల్ ఫోన్లపై దృష్టి సారిస్తున్నాయి. ఇప్పటి వరకు శామ్‌సంగ్, వన్‌ప్లస్ తదితర కంపెనీలు ఫోల్డబుల్ మొబైల్స్‌ని పరిచయం చేశాయి. ఆపిల్ మాత్రం ఫోల్డబుల్‌పై దృష్టి మాత్రం సారించలేదు. ప్రస్తుతం కంపెనీ ఫోల్డబుల్ మోడల్‌పై దృష్టి సారించినట్లు సమాచారం. అయితే, కంపెనీ అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ.. ఆపిల్ తొలి ఫోల్డబుల్ ఐఫోన్‌ని 2026 నాటికి లాంచ్ చేయనున్నదని ఓ నివేదిక తెలిపింది. ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్స్ గత కొద్దిరోజులుగా స్థిరమైన వృద్ధిని సాధించింది. ఈ రంగంలో శాంసంగ్, హువావే, మోటరోలా తదితర ప్రధాన కంపెనీలు ముందున్నాయి. శామ్‌సంగ్ జెడ్-సిరీస్‌తో మార్కెట్‌లో ముందంజలో ఉన్నది. ప్రతి కొత్త వెర్షన్‌తో డిజైన్‌తో పాటు క్వాలిటీని సైతం మెరుగుపరుస్తూ వస్తున్నది. ఆపిల్ ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌ను లాంచ్ చేస్తుందన్న వార్త వినియోగదారుల్లో ఉత్సాహాన్ని పెంచింది. ఆపిల్ ఫోల్డబుల్ ఐఫోన్ మార్కెట్లో కొత్త అవకాశాలను తెరిచి, యూజర్లకు సరికొత్త ఎక్స్‌పీరియన్స్‌ను అందించనుందని నివేదిక



పేర్కొంది. ఇటీవల డీఎస్‌సీసీ (డిస్‌ప్లే సప్లై చైన్ కన్సల్టెంట్స్) నివేదిక 2019 నుంచి 2023 వరకు ప్రతి సంవత్సరం 40 వృద్ధి చెందుతున్న తర్వాత.. 2024లో మార్కెట్ కేవలం 5శాతం పెరుగుతుందని అంచనా వేస్తూ ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్ మార్కెట్ సవాళ్లను హైలైట్ చేసింది. 2024లో థర్డ్ క్వార్టర్‌లో ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్ డిస్‌ప్లేల డిమాండ్ సంవత్సరానికి 38శాతానికి తగ్గింది. ఫ్లెక్సిబుల్ ఓఎల్ఈడీ డిస్‌ప్లే మిలియన్ల సార్లు ఫోల్డ్ చేసినా ఎలాంటి నష్టం లేకుండా పని చేస్తుంది. ఆపిల్ కొత్త డిజైన్.. ప్రస్తుత ఐఫోన్ పీచర్స్, కొత్త ఫోల్డింగ్ మెకానిజానికి జోడించడం ద్వారా ఓ ప్రత్యేకమైన ఎక్స్‌పీరియన్స్ అందించనున్నది. ఆపిల్ ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్స్ అందుబాటులోకి వస్తే మార్కెట్‌పై భారీ ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఎందుకంటే ఇప్పటికే ఆపిల్ ఉత్పత్తులు మార్కెట్లకు భారీగా డిమాండ్ ఉన్న విషయం తెలిసిందే.

# యూజర్లకు షాక్ ఇచ్చిన వాట్సాప్..!

వాట్సాప్ యూజర్లకు షాక్ ఇచ్చేందుకు సిద్ధమైంది. ఇప్పటికే పాత వర్షెన్ ఫోన్లకు వాట్సాప్ సేవలను నిలిపివేసిన విషయం తెలిసిందే. తాజాగా మరో 33 ఫోన్లకు సైతం సర్వీసులను నిలిపివేయనున్నట్లు ప్రకటించింది. ఈ మోడల్స్‌లో ఆండ్రాయిడ్, ఐఓఎస్ యూజర్లకు సేవలు నిలిచిపోతాయని పేర్కొంది. వాట్సాప్ యూజర్లకు షాక్ ఇచ్చేందుకు సిద్ధమైంది. ఇప్పటికే పాత వర్షెన్ ఫోన్లకు వాట్సాప్ సేవలను నిలిపివేసిన విషయం తెలిసిందే. తాజాగా మరో 33 ఫోన్లకు సైతం సర్వీసులను నిలిపివేయనున్నట్లు ప్రకటించింది. ఈ మోడల్స్‌లో ఆండ్రాయిడ్, ఐఓఎస్ యూజర్లకు సేవలు నిలిచిపోతాయని పేర్కొంది. ఐఫోన్స్, హువావే, లెనెవో, ఎల్‌జీ, మోటరోలా, సామ్‌సంగ్, సోనీ కంపెనీలకు చెందిన మోడల్స్ ఉన్నాయి. మోటా యాజమాన్యంలోని మెసేజింగ్ యాప్ వాట్సాప్ ఐఓఎస్ 15.1 కంటే పాత వెర్షన్లకు సపోర్ట్‌ని నిలిపివేయాలని నిర్ణయించింది. వాట్సాప్ ఇకపై ఐఓఎస్ 15.1 కంటే పాత వెర్షన్‌లను మే 5న, 2025 నుంచి సపోర్ట్ ఇవ్వనున్నట్లు చెప్పింది. వాట్సాప్‌తో పాటు వాట్సాప్ బిజినెస్‌కి సైతం వర్తిస్తుందని తెలిపింది. ఐఓఎస్ వెర్షన్ యూజర్లు తప్పనిసరిగా కొత్త మొబైల్స్‌కి మారాలని సూచించింది. వాస్తవానికి, ఈ మోడల్స్‌లో సెక్యూరిటీ అప్‌డేట్స్ రావడం నిలిచిపోయింది.



# జాతీయం – అంతర్జాతీయం

## అభివృద్ధి పేరిట పర్యావరణానికి తూట్లు




న్యూఢిల్లీ : అభివృద్ధి పేరుతో కేంద్రంలోని పాలకులు పచ్చటి పర్యావరణాన్ని పెట్టుబడిదారుల చేతుల్లో రెడీఅయిపోతున్నారు. అటవీ సంపదను దోచుకునేలా తమ వారు అనుకున్న పెద్దలకు అప్పగించేలా ఉత్తర్వులు జారీ చేస్తున్నారు. తాజాగా మౌలిక సదుపాయాలు, ఇతర అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన అటవీ భూముల స్వాధీనానికి వేగవంతంగా అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వం వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించింది. అటవీ భూములకు అనుమతులు మంజూరు చేయడానికి చాలా సమయం పడుతోందని, దీనిని తగ్గించాలని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు,
అటవీ శాఖకు చెందిన చీఫ్ కన్సర్వేటివ్‌లకు పంపిన కార్యాలయ మెమోరాండంలో కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ సూచించింది. 2023వ సంవత్సరపు వన సంరక్షణ ఎవమ్ సంవర్ధన నిబంధనల్లో నిర్దేశించిన గడువును పరిగణనలోకి తీసుకోని అధికారులకు తీవ్ర హెచ్చరికలు జారీ చేయాలని ఆ నోటీసులో ఆదేశించింది. అటవీ భూముల్లో చేపట్టే ప్రాజెక్టుల విషయంలో అనుసరించాల్సిన ప్రక్రియను, నిర్దేశించుకోవాల్సిన కాలపరిమితిని ఆ నిబంధనలు నోటిఫై చేశాయి.
అనుమతుల మంజూరు ప్రక్రియకు ఎంత సమయం పడుతోందన్న విషయంపై సమీక్ష జరిపామని మంత్రిత్వ శాఖ తెలిపింది. వన సంరక్షణ ఎవమ్ సంవర్ధన్ అధినియంలో నిర్దేశించిన కాలపరిమితికి రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల అధికారులు కట్టుబడి ఉండడం లేదని చెప్పింది.
పలు సందర్భాల్లో నిర్దేశించిన దాని కంటే రెట్టింపు సమయం తీసుకుంటున్నారని ప్రస్తావించింది. అయితే ఈ జాప్యానికి కారణాలేమిటో ఆ అధికారులు వివరించలేదని తెలిపింది. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నానని అంటూ నిబంధనలకు ప్రాసెసింగ్ అధికారులు కట్టుబడి ఉండేలా చూడాల్సిన అవసరం ఉన్నదని మంత్రిత్వ శాఖ అభిప్రాయపడింది.

## ఎవరీ అల్ జొలాని?



డమాస్కస్ : సిరియాలో అసద్ ప్రభుత్వాన్ని తిరుగుబాటుద్వారా కూల్చివేసి అధికారం చేజిక్కించుకున్న ఇస్లామిక్ అలయెన్స్ నాయకుడు 45 ఏళ్ల అబూ మహ్మద్ జొలాని వార్తల్లో వ్యక్తి అయ్యాడు. అసలు ఎవరీ జోలానీ? ఏమిటి ఈయన నేపథ్యం? వంటి ప్రశ్నలు తలెత్తడం సహజం. జొలాని 1982లో సిరియా రాజధాని డమాస్కస్‌కు సమీపంలోని మజె పట్టణంలోజన్మించాడు. వీరి మూలాలు పాలస్తీనాలో ఉన్నాయి. 1967లో పాలస్తీనాపై ఇజ్రాయిల్ దురాక్రమణ పూరిత యుద్ధం సాగించినప్పుడు వీరి తాత పాలస్తీనాలోని గొలాన్ హైట్స్ నుంచి శరణార్థిగా సిరియాకు బలవంతంగా తరలించబడ్డారు. మొదట జిహాదిస్టుగా ఆరంభమైన జొలాని జీవితం అనేక మలుపులు తిరిగింది. ఈ తిరుగుబాటు నాయకుడి మూలాలు ఇస్లామిక్ తీవ్రవాద సంస్థ అల్‌ఖైదాలో ఉన్నాయి. మొదట అల్‌ఖైదాలో చేరాడు. అయిదేళ్ల పాటు నిర్బంధంలో ఉన్నాడు. ఇరాక్‌లో జిహాదిస్టుగా తర్ఫీదు పొందాడు. 2001 సెప్టెంబరు 11 దాడుల తర్వాత అమెరికా ఇరాక్‌పై దాడి చేసినప్పుడు అతను ఆ దేశం వీడి స్వదేశమైన సిరియాకు తిరిగి వచ్చి అల్‌ఖైదా సిరియా శాఖగా హయత్ తెహ్రీర్ అల్‌షామ్ (హెచ్‌టిఎస్)ను ను స్థాపించి ఉగ్రవాద కార్యకలాపాలు సాగించాడు. 2011 మార్చిలో అసద్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మొదటిసారి తలెత్తిన తిరుగుబాటులో పాల్గొన్నాడు. అమెరికా, ఇజ్రాయిల్ ఇతర పశ్చిమ దేశాల అండతో సిరియాలో ఇస్లామిస్ట్ తీవ్రవాద గ్రూపులను, స్థానిక మిలీషియాలను కలుపుకుని ఇస్లామిక్ అలయెన్స్ (దీనినే అల్ నుస్రా ఫ్రంట్) ను ఏర్పాటు చేశాడు. 2013లో అల్‌ఖైదా నుంచి చీలి ఐసిస్‌ను అబు బకర్ ఏర్పాటు చేసినప్పుడు దానిలో చేరేందుకు జొలాని తిరస్కరించి, అల్‌ఖైదాపట్ల తన విధేయతను చాటుకున్నాడు. అసద్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అన్ని సాయుధ, తీవ్రవాద గ్రూపులను కలుపుకుని పశ్చిమ దేశాల అండతో అసద్ ప్రభుత్వాన్ని కూలదోశాడు.

## సంజీవ్ భట్ నిర్దోషి

### కస్టడీ వేధింపుల కేసులో గుజరాత్ కోర్టు తీర్పు



పోరుబందర్ : 1997 కస్టడీ వేధింపుల కేసులో మాజీ ఐపిఎస్ అధికారి సంజీవ్ భట్‌ను గుజరాత్‌లోని పోరుబందర్‌లో కోర్టు నిర్దోషిగా ప్రకటించింది. ఈ కేసులో సంజీవ్ భట్‌పై అభియోగాలను 'సందేహం లేకుండా నిరూపించలేకపోయారు' అని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ మేరకు అడిషనల్ చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ముఖేష్ పాండ్యా శనివారం తీర్పు ఇచ్చారు. తీర్పు పూర్తి పాఠం ఆదివారం అందుబాటులోకి వచ్చింది. ప్రభుత్వోద్యోగిగా నిధులు నిర్వర్తిస్తున్న నిందితుడ్ని ప్రాసిక్యూట్ చేయడానికి అవసరమైన అనుమతి కూడా తీసుకోలేదని కోర్టు పేర్కొంది. పోరుబందర్ ఎస్పిగా సంజీవ్ భట్ పనిచేస్తున్న సమయంలో ఆయుధాల చట్టం, టాడా కింద నమోదైన కేసులో నేరాన్ని అంగీకరించాలని శారీరకంగా, మానసికంగా తనను హింసించారని భట్, కానిస్టేబుల్ విజుభాయి చౌపై నారన్ జాదవ్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. 1994 ఆయుధాల ల్యాండింగ్ కేసులో 22 మంది నిందితుల్లో జాదవ్ ఒకరు. ముందుగా 1997, జులై 6న పోరుబందర్ మేజిస్ట్రేట్ కోర్టును నారన్ జాదవ్ ఆశ్రయించారు. తనను పోలీసుల బృందం చిత్ర హింసలు పెట్టిందని, ప్రైవేట్ పార్ట్స్‌తో పాటు శరీరంలోని వివిధ భాగాలకు విద్యుత్ షాక్ పెట్టారని జాదవ్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. జాదవ్ ఫిర్యాదును స్వీకరించిన కోర్టు 1998, డిసెంబరు 31న భట్, చౌలకు సమన్లు జారీ చేసింది. ఈ కోర్టు ఆదేశాలతో 2013, ఏప్రిల్ 15న పోరుబందర్ సిటీ బి–డివిజన్ పోలీస్‌స్టేసన్‌లో భట్, చౌ (మరణానంతరం)పై ఎఫ్ఐఆర్ నమోదయింది. ఐపిసి సెక్షన్లు 330, 324 కింద కేసు నమోదు చేశారు. ఫిర్యాదుదారుడి ఆరోపణలను నిరూపించలేకపోయారని కోర్టు భట్‌ను నిర్దోషిగా ప్రకటించింది. కాగా, సంజీవ్ భట్ ప్రస్తుతం రాజ్‌కోట్ సెంట్రల్ జైల్లో రెండు కేసులకు సంబంధించిన శిక్ష అనుభవిస్తున్నారు. 1990 జామ్‌నగర్‌లో కస్టడీ మృతి కేసులో జీవిత ఖైదు, 1996లో రాజస్థాన్‌కు చెందిన లాయర్‌ను డ్రగ్స్ కేసులో ఇరికించిన కేసులో భట్ శిక్ష అనుభవిస్తున్నారు.

## దక్షిణ కొరియా మాజీ రక్షణ మంత్రి అరెస్ట్



సియోల్ : దక్షిణ కొరియాను గందరగోళంలోకి నెట్టిన మార్షల్ లా విధింపులో కీలక పాత్రధారుల్లో ఒకరైన రక్షణ శాఖ మాజీ మంత్రి కిమ్ యోంగ్ హ్యూన్‌ను అరెస్ట్ చేసినట్లు స్థానిక మీడియా ఆదివారం తెలిపింది. సైనిక పాలన యత్నం విఫలమైన తరువాత రక్షణ మంత్రిగా యోంగ్ తప్పుకున్న సంగతి తెలిసిందే. పార్లమెంటులో అధ్యక్షుడు యూన్‌సుక్ యోల్‌పై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అభిశంసన తీర్మానానికి మూడింట రెండొంతుల మెజార్టీ లభించనందున అది ఆటోమేటిక్‌గా రద్దయింది. ఈ పరిణామం జరిగిన మరుసటి రోజే రక్షణ శాఖ మాజీ మంత్రి అరెస్టు కావడం గమనార్హం.ఆయన ఇతర దేశాలకు పారిపోకుండా ప్రయాణాలపై నిషేధం విధించింది. అధ్యక్షుడు యూన్, మాజీ రక్షణ మంత్రి కిమ్ యోంగ్ సహా ఇతరులపై తిరుగుబాటు ఆరోపణలపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కిమ్‌యోంగ్ అరెస్ట్‌పై అధికార యంత్రాంగం స్పందించాల్సి వుంది.

## సిరియాలో తిరుగుబాటు

డమాస్కస్: సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్ పదవీచ్యుతులయ్యారు. అమెరికా మద్దతు కలిగిన సిరియన్ ఫ్రీ ఆర్మీ' దళాల తిరుగుబాటు దారులు ఆదివారం ఉదయం రాజధాని డమాస్కస్ ను ఆక్రమించుకోవడంతో సిరియా వారి వశమైంది. అధ్యక్షుడు అసద్ దేశం విడిచి విమానంలో అజ్ఞాత ప్రదేశానికి వెళ్లిపో యారని సీనియర్ సైనిక అధికారి ఒకరు తెలిపారు. దీంతో 24 ఏళ్ల అసద్ పాలనకు తెరపడిందని ఆర్మీ కమాండ్ అధికారులు చెప్పారు. హయత్ తెహ్రీర్ అల్–షామ్ (హెచ్‌టిఎస్), ఫ్రీ సిరియన్ ఆర్మీ (ఎఫ్ఎస్ఎ), ఇతర స్థానిక మిలీషియా గ్రూపులతో కూడిన కూటమి వారం రోజుల తిరుగుబాటులో కీలకమైన నగరాలను ఒకటి తరువాత ఒకటి ఆక్రమిస్తూ చివరి దుర్గమైన డమాస్కస్‌ను స్వాధీనం చేసుకోవడంతో అసద్ ప్రభుత్వం పతనమైంది. తిరుగుబాటు నాయకుడు అబూ మహ్మద్ అల్ జొలాని నేతృత్వంలోని హయత్ తెహ్రీర్ అల్ షామ్ (హెచ్‌టిఎస్) ఒక ప్రకటన చేస్తూ 'ఈ రోజుతో ఒక చీకటి శకం ముగిసింది. కొత్త శకానికి నాంది పలుకుతున్నాం' అని పేర్కొంది.
సిరియాలో చోటుచేసుకున్న ఈ నాటకీయ పరిణామాలపై రష్యా, ఇరాన్, ఇరాక్ తదితర పశ్చిమాసియా దేశాలు దిగ్భ్రాంతి వ్యక్తం చేయగా, అమెరికా, ఫ్రాన్స్, ఇజ్రాయిల్ తదితర దేశాలు దీనిని స్వాగతించాయి.

## సిరియాలో పోరుకు యుఎస్ దూరంగా ఉండాలి



వాషింగ్టన్ : సిరియాలో ప్రతిపక్ష బలగాలు రాజధానిపై ఆధిపత్యం కోసం ముందుకు సాగుతుండగా అక్కడ తీవ్రం అవుతున్న సంఘర్షణకు యుఎస్ మిలిటరీ దూరంగా ఉండాలని అధ్యక్షుడుగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ శనివారం పిలుపు ఇచ్చారు. 'ఇది మా పోరాటం కాదు' అని ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో ట్రంప్ స్పష్టం చేశారు. రష్యా, ఇరాన్ మద్దతు ఉన్న సిరియా అధ్యక్షుడు బాషర్ అస్సద్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటుదారులు వేగంగా పురోగమిస్తుండడాన్ని ప్రపంచ నేతలు గమనిస్తుండగా, బైడెన్ ప్రభుత్వానికి జోక్యం చేసుకునే ఉద్దేశం లేదని అధ్యక్షుడు జో బైడెన్ జాతీయ భద్రత సలహాదారుడు జేక్ సులివాన్ స్పష్టం చేశారు. 'సిరియా అంతర్యుద్ధంలో సైనికపరంగా యునైటెడ్ స్టేట్స్ జోక్యం చేసుకోబోవడం లేదు' అని సులివాన కాలిఫోర్నియాలో ఒక కార్యక్రమంలో సభికులతో చెప్పారు. సిరియాలో పోరు వల్ల కలుగుతున్న అవకాశాలను వినియోగించుకోకుండా ఇస్లామిక్ స్టేట్‌ను అడ్డుకోవడానికి యుఎస్ అవసరమైన చర్యలు తీసుకుంటుంది అని ఆయన సూచించారు. సిరియా తిరుగుబాటుదారులు క్రితం నెల చివర్లో పురోగమించసాగినప్పటి నుంచి వారి నాటకీయ దూకుడు ధోరణిపై ట్రంప్ మొదటిసారిగా పైవిధంగా వ్యాఖ్యానించారు. అస్సద్ అధికారంలో కొనసాగడానికి అమెరికా దన్నుకు ఆయన అర్హుడు కాదని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

## ఈవీఎంలపై విశ్వాసం లేదు:



ముంబయి: మహారాష్ట్ర లో మహాయుతి ప్రభుత్వం కొలువుదీరిన విషయం తెలిసిందే. ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ(ఎంవీఏ) సభ్యులు ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో జరిగిన ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో అనుమానాలు ఉన్నాయని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ వ్యాఖ్యానించారు. షోలాపూర్ జిల్లాలోని మర్కద్వాడి గ్రామంలో యాంటి–ఈవీఎం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికలు జరుగుతాయి. కొందరు గెలుస్తారు. కొందరు ఓడిపోతారు.అయితే ''ఇటీవల మహారాష్ట్రలో జరిగిన ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో అనుమానాలున్నాయి. ఈవీఎంలపై ప్రజల్లో విశ్వాసం లేదు. అయినా.. ఓటు వేశారు. అమెరికా, ఇంగ్లాండ్‌తో సహా ప్రపంచమంతా బ్యాలెట్ విధానంలో ఎన్నికలు నిర్వహిస్తోంది. భారత్‌లో మాత్రమే ఈవీఎంలు ఎందుకు? ఇక్కడి ప్రజలు బ్యాలెట్‌లతోనే ఎన్నికలు నిర్వహించాలని కోరుకుంటున్నారు" అని పేర్కొన్నారు.

## 'మెజార్టీ' కోరిక ప్రకారమే భారత్ నడుస్తుంది




అలహాబాద్: మెజార్టీ కోరిక ప్రకారమే భారత్ దేశం నడుస్తుందని అలహాబాద్ హైకోర్టు జడ్జి జస్టిస్ శేఖర్ కుమార్ యాదవ్ వ్యాఖ్యలు చేయడం వివాదంగా మారింది. ఆదివారం అలహాబాద్ హైకోర్టు లైబ్రరీ హాల్ న్యాయవాదులు, వీహెచ్‌పీ వాలంటీర్లతో మాట్లాడుతూ జడ్జి ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఇది హిందూస్థాన్ అని చెప్పడానికి నాకు ఎలాంటి సందేహం లేదు. ఇది మెజార్టీ కోరిక ప్రకారమే నడుస్తుంది' అని అన్నారు. ముస్లింలు తమ సంస్కృతులు అనుసరించాలని హిందువులు కోరుకోరని, అయితే ముస్లింలు తమ దేవుళ్లని, సంస్కృతిని, గొప్పవారిని అవమానించకూడదనే హిందువులు కోరుకుంటున్నారని చెప్పారు. అలాగే, ముస్లిం పేరును ప్రస్తావించకుండా వారు హిందువుల జంతువులను చంపుతున్నప్పుడు వారి పిల్లలు దయ, సహనంతో ఎలా ఉంటారని ప్రశ్నించారు. 'మేం (హిందువులు) మా పిల్లలకు సహనం, దయ నేర్పుతాం. జంతువలు, ప్రకృతిని ప్రేమించడం నేర్పిస్తాం. కానీ మీకు అలా ఉండదు. మీ పిల్లల ముందే మా జంతువులను వధిస్తారు. దీంతో మీ పిల్లలు సహనం, దయ ఎలా నేర్చుకుంటారు' అని ప్రశ్నించారు. అలాగే, ఉమ్మడి పౌర స్మృతిని (యూసీసీ) కూడా జడ్జి ఈ సమావేశంలో ప్రస్తావించారు. ముస్లింలు అనేక మంది భార్యలను కలిగిఉండటం, ట్రిపుల్ తలాక్, హలాల్.. ఇక చెల్లవని చెప్పారు. యూసీసీ సుప్రీంకోర్టు కూడా సమర్థిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ దినేష్ పాఠక్ కూడా పాల్గొన్నారు. అయితే ఆయన అక్కడ ప్రసంగించలేదు. కాగా, జడ్జి శేఖర్ కుమార్ యాదవ్ ప్రసంగం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పదవిలో ఉన్న ఒక జడ్జి వీహెచ్‌పీ కార్యక్రమంలో ఎలా పాల్గొంటారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే వివాదాలు జడ్జి యాదవ్‌కు కొత్త కాదు. 2021లో 'ఆక్సిజన్‌ను పీల్చే, విడుదల చేసే ఏకైక జంతువు ఆవు'అని చెప్పడం ద్వారా వార్తల్లోకి వచ్చారు. ఆవును జాతీయ జంతువుగా మార్చాలని డిమాండ్ చేశారు.

## పని వేళల్లో సిబ్బంది ఆన్‌లైన్ గేమ్స్, సోషల్ మీడియాపై నిషేధం



తిరువనంతపురం : పని వేళల్లో సిబ్బంది మొబైల్ ఫోన్లు, సోషల్‌మీడియాలో కంటెంట్ చూడడంపై నిషేధం విధిస్తూ కేరళ హైకోర్టు మెమోరాండం ఈ నెల 2వ తేదీన మెమోరాండం జారీ చేసింది. 'ఇప్పుడు చాలామంది సిబ్బంది పని వేళల్లో కానీ లేదా విరామ సమయంలో కానీ ఆన్‌లైన్ గేమ్స్ ఆడుతున్నారు. సోషల్‌మీడియా కంటెంట్‌ని వీక్షిస్తున్నారు. ఈ పనుల వల్ల రోజువారీ ఆఫీసు పనులకు ఆటంకం కలుగుతుందని గుర్తించడం జరిగింది. అందుకే ఇలాంటి చర్యలకు సిబ్బంది పాల్పడకూదని విరామ సమయంలో, పనివేళల్లో ఆన్‌లైన్ గేమ్స్, సోషల్‌మీడియాపై నిషేధం విధించడం జరిగింది' అని కేరళ హైకోర్టు మెమోరాండంలో పేర్కొంది. ఈ ఉల్లంఘనలు అతిక్రమించినట్లైతే చర్యలు తీవ్రంగా ఉంటాయని రిజిస్ట్రార్ జనరల్ జి. గోపకుమార్ సంతకం చేసిన మెమో పేర్కొంది. అయితే సీనియర్ అధికారులు, డ్రైవర్లు వారి రోజువారీ బాధ్యతల దృష్ట్యా ఈ నిబంధనలకు మినహాయింపునిచ్చారు.

## ఫిక్సిడ్ డిపాజిట్‌పై పన్ను విధించినందుకు.. బ్యాంక్ మేనేజర్‌పై ఒక వ్యక్తి దాడి

అహ్మదాబాద్: ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై పన్ను విధించి మినహాయించినందుకు బ్యాంక్ మేనేజర్‌పై ఒక వ్యక్తి దాడి చేసిన ఘటన గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో చోటు చేసుకుంది. ఎఫ్‌డిపై పన్నుపై మొదలైన వాగ్వాదం వారి మధ్య ఘర్షణకు దారితీసింది. వ్యక్తి అతడి తల్లితో పాటు అక్కడున్న వారు వారిని విడిపించేందుకు ప్రయత్నించారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. శనివారం వస్త్రాపూర్ ప్రాంతంలోని యూనియన్ బ్యాంక్ బ్రాంచ్‌కు కస్టమర్ జైమన్ రావల్ వెళ్లాడు. ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై పెరిగిన పన్నుపై ఆగ్రహం చెందాడు. దీని గురించి బ్యాంక్ మేనేజర్, అతడి మధ్య వాగ్వాదం జరిగింది. ఇది తీవ్ర ఘర్షణకు దారితీసింది. దీంతో వారిద్దరూ ఒకరినొకరు చొక్కా కాలర్ పట్టుకుకున్నారు. ఈ నేపథ్యంలో బ్యాంకు ఉద్యోగి తలపై జైమన్ రావల్ కొట్టాడు.కాగా, తన కుమారుడ్ని నిలువరించేందుకు అతడి తల్లి ప్రయత్నించింది. అలాగే బ్యాంకులోని మిగతా సిబ్బంది కూడా కస్టమర్ జైమన్ రావల్‌ను ప్రతిఘటించేందుకు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో మరో బ్యాంకు సిబ్బందితో కూడా అతడు ఘర్షణపడ్డాడు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బ్యాంకులోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు.

# చక్కని ఆరోగ్యం



## మేక పాలు తాగితే కలిగే లాభాలు తెలిస్తే..!

కణాల అభివృద్ధికి ఉపయోగపడుతుంది. మేక పాలు తాగడం వల్ల రోగ నిరోధక శక్తి మెరుగుపడుతుంది. ప్రతిరోజు మేకపాలు తాగడం వల్ల రక్తపోటు నియంత్రిస్తుంది. మేక పాలను తాగడం వల్ల జీవక్రియ మెరుగుపడుతుంది. మేక పాలతో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. గేదె, ఆవు పాలు మాదిరిగానే మేక పాలు తాగడం వల్ల కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందుతారని ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. మేక పాలలో కూడా పోషకగుణాలు సమృద్ధిగా ఉంటాయని చెబుతున్నారు. ప్రొటీన్స్, కాల్షియం ఎక్కువగా ఉండే మేక పాలను తాగడం వల్ల ఎముకలు దృఢంగా ఉంటాయని చెబుతున్నారు. మేక పాలల్లో అమినోయాసిడ్స్ పుష్కలంగా ఉండటం వల్ల శరీరానికి కావాల్సిన పోషకాలు అన్ని సక్రమంగా అందుతాయి. ఆవు పాల కంటే ఎక్కువ ప్రోటీన్, అవసరమైన విటమిన్లు, తక్కువ లాక్టోస్ మేకపాలలో ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. దీంతో మేకపాలు సలభంగా జీర్ణమవుతాయని అంటున్నారు. ఒక కప్పు మేక పాలు తీసుకోవడం వల్ల 30 శాతం ఫాటీ ఆమ్లాలను శరీరం అధికంగా పొందుతుందని ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. మేక పాలలో ఉండే బయోఆర్గానికి సోడియం శరీరానికి చాలా మేలు చేస్తుంది. కణాల అభివృద్ధికి ఉపయోగపడుతుంది. మేక పాలు తాగడం వల్ల రోగ నిరోధక శక్తి మెరుగుపడుతుంది. ప్రతిరోజు మేకపాలు తాగడం వల్ల రక్తపోటు నియంత్రిస్తుంది. మేక పాలను తాగడం వల్ల జీవక్రియ మెరుగుపడుతుంది. డెంగ్యూ సోకిన వారికి రక్తంలో ప్లేట్ లేట్స్ తగ్గిపోతుంటాయి. వారికి మేక పాలు ఇస్తే మంచి ఫలితం ఉంటుందని చెబుతారు. కానీ, డెంగ్యూ చికిత్సతో దీనికి ఎటువంటి సంబంధం లేదు. ఇది ఒక పోషకమైన ఎంపిక, శరీరానికి అవసరమైన పోషణను అందించగలదని నిపుణులు అంటున్నారు, అయితే ఇది ప్లేట్‌లెట్లను పెంచడంలో లేదా డెంగ్యూ వైరస్ ప్రభావాన్ని నేరుగా నియంత్రించడంలో సహాయపడదు.

## ఖాళీ కడుపుతో ఈ నీళ్లు తాగితే..!

బెల్లం ఒక సహజ స్వీటెనర్. బెల్లంలోని పోషకాలు ఆరోగ్యానికి ఎన్నో రకాలుగా మేలు చేస్తాయని పోషకాహర నిపుణులు చెబుతున్నారు. దీనిలో కాల్షియం, మెగ్నిషియం, పొటాషియం, జింక్, ఫాస్పరస్ వంటి ఖనిజ లవణాలతో పాటు బి కాంప్లెక్స్, సి, బి2, ఈ.., లాంటి విటమిన్లు సమృద్ధిగా ఉన్నాయి. శీతాకాలం మన డైట్‌లో బెల్లం చేర్చుకుంటే.. శరీరంలో వేడిని పుట్టిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఆయుర్వేదం ప్రకారం.. ప్రతి రోజూ ఉదయం ఖాళీ కడుపుతో.. బెల్లం నీరు తాగితే ఆరోగ్యానికి ఎంతో మేలు అంటున్నారు. ఆయుర్వేదం ప్రకారం, వేడినీటిలో బెల్లం కలుపుకుని తాగితే.. ఆరోగ్యానికి మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. శీతాకాలంలో జలుబు, దగ్గు, ఫ్లూ వంటి సమస్యలు ఎక్కువగా ఉంటాయి. బెల్లంలోని పోషకాలు జలుబు, దగ్గు, ఫ్లూ లక్షణాలను తగ్గిస్తాయి. బెల్లంలో.. ఫినోలిక్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడితో పోరాడతాయి. శరీరాన్ని రిలాక్స్ చేసి.. మనం ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడుతుంది.

ఆయుర్వేదం ప్రకారం, వేడినీటిలో బెల్లం కలుపుకుని తాగితే.. ఆరోగ్యానికి మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. శీతాకాలంలో జలుబు, దగ్గు, ఫ్లూ వంటి సమస్యలు ఎక్కువగా ఉంటాయి. బెల్లంలోని పోషకాలు జలుబు, దగ్గు, ఫ్లూ లక్షణాలను తగ్గిస్తాయి. బెల్లంలో.. ఫినోలిక్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడితో పోరాడతాయి. శరీరాన్ని రిలాక్స్ చేసి.. మనం ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడుతుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో బెల్లం నీరు తీసుకోవటం వల్ల శరీరంలో ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది. బెల్లంలోని మెగ్నీషియం, విటమిన్లు %దీ1, దీ%6, సీ తోపాటుగా ఇతర యాంటీఆక్సిడెంట్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. దీంతో మన శరీరం ఇన్ఫెక్షన్లతో సమర్థవంతంగా పోరాడుతుంది. బెల్లం నీరు శరీరం నుంచి



విషాన్ని తొలగించడానికి సహాయపడుతుంది. బెల్లంలో ఫైబర్ మెండుగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను శుభ్రం చేస్తుంది. శ్వాసకోశ వ్యవస్థ, ఊపిరితిత్తులు, ఆహార పైపులు, కడుపు, పేగులను కూడా శుభ్రపరుస్తుంది. ఇది న్యాచురల్ డైజెస్టివ్ ఎంజైమ్‌లను మెరుగుపరుస్తుంది. జీర్ణక్రియ వేగంగా జరిగేలా చేస్తుంది. కిడ్నీ సమస్యలను నయం చేస్తుంది. బెల్లం నీరు శరీరంలో పేరుకున్న కొవ్వును కరిగిస్తుంది. ఇందులో ఉండే పొటాషియం శరీరంలోని ఎలక్ట్రోలైట్, మినరల్ లెవెల్స్‌ను బ్యాలెన్స్ చేయడంలో సహాయపడుతుంది. జీవక్రియను పెంచుతుంది. ఫలితంగా అధిక కొలెస్ట్రాల్ సమస్య తలెత్తకుండా ఉంటుంది. ఫలితంగా గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. ఇకపోతే, బెల్లం నీరు తయారీ కోసం కావాల్సినంత బెల్లం, చియా సీడ్స్, నిమ్మకాయ, పుదీనా ఆకులు తీసుకోవాలి. ముందుగా మీకు సరిపడా నీళ్లు తీసుకుని అందులో బెల్లం పూర్తిగా కరిగిపోయే వరకు వేడి చేసుకోవాలి. ఇప్పుడా నీటిలో నిమ్మరసం, చియా సీడ్స్, పుదీనా ఆకులు వేసుకుని కాస్త గోరు వెచ్చగా తాగితే సరిపోతుంది.

## క్యాన్సర్ రోగులకు కాస్త ఊరట..
## కేంద్రం చొరవతో తగ్గిన మందుల రేట్లు



మారిన జీవన విధానం, వాతావరణంలో మార్పులతో రకరకాల వ్యాధుల బారిన పడుతున్నారు. ప్రస్తుతం వయసుతో సంబంధంలేకుండా క్యాన్సర్ బారిన పడుతున్న బాధితుల సంఖ్య మన దేశంలో రోజు రోజుకీ పెరుగుతోంది.క్యాన్సర్ కు చికిత్స అతి ఖరీదైనది. శరీరంలో పెరిగే క్యాన్సర్ కణాలను చంపడానికి మందులను కొనుగోలు చేయడం అనేది సామాన్యులకు భారంగా నేపథ్యంలో.. క్యాన్సర్ రోగులకు కేంద్రం గొప్ప ఉపశమనం కలిగించింది. ఖరీదైన వ్యాధిగా మారిన క్యాన్సర్ బాధితులకు కేంద్రం గొప్ప ఉపశమనం కలిగించింది. మూడు రకాల క్యాన్సర్ సంబంధిత మందులపై కస్టమ్ డ్యూటీని తొలగిస్తున్నట్లు కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ లోక్‌సభలో ప్రకటించింది. ఫార్ములేషన్‌లపై బేసిక్ కస్టమ్స్ డ్యూటీ (బిసిడి)ని సున్నాకి తగ్గించినట్లు కేంద్రం నోటిఫికేషన్‌లు జారీ చేసింది. ఈ యాంటీకాన్సర్ ఔషధాలపై జీఎస్టీ రేట్లను 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించమని కోరుతూ నోటిఫికేషన్ జారీ చేసినట్లు వెల్లడించారు.

కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్‌లకు అనుగుణంగా ఈ ఔషధాల తయారీదారులు ఈ మందులపై ఎంఆర్‌పిని తగ్గించారని.. ఈ మేరకు నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్‌పిపిఎ)కి సమాచారాన్ని అందించారని ఆమె చెప్పారు. ట్రాస్టాజుమాబ్ డెరక్స్‌టెకాన్, ఒసిమెర్టినిబ్, దుర్వాలుమాబ్ ఔషధాలపై తయారీదారులు గరిష్ట రిటైల్ ధర (ఎంఆర్‌పి)ని తగ్గించడం ప్రారంభించారని.. ఈ ప్రయోజనం క్యాన్సర్ బాధితులకు అందించాలని ప్రభుత్వం ఆదేశించినట్లు శుక్రవారం పార్లమెంటుకు తెలియజేసింది. GST రేట్లలో తగ్గింపు, కస్టమ్స్ సుంకాల నుంచి మినహాయింపు కారణంగా ట్రాస్టాజుమాబ్ డెరక్స్‌టెకాన్, ఒసిమెర్టినిబ్, దుర్వాలుమాబ్ ఔషధాలపై MRP తగ్గించాలని కంపెనీలను ఆదేశిస్తూ NPPA ఒక మెమోరాండం జారీ చేసింది. తద్వారా తగ్గిన పన్నులు, సుంకాల ప్రయోజనాలను వినియోగదారులకు అందించడానికి.

. మందుల ధరల్లో వచ్చిన మార్పుకి సంబంధించిన గురించి సమాచారాన్ని ప్రతి ఒక్కరికీ అందించాలని సూచించారు. భారతదేశంలో క్యాన్సర్ కేసులు శర వేగంగా పెరుగుతున్నాయి. ఇటీవలి లాన్సెట్ అధ్యయనం ప్రకారం మనదేశంలో 2019లో సుమారు 12 లక్షల కొత్త క్యాన్సర్ కేసులు.. 9.3 లక్షల మరణాలు నమోదయ్యాయి. ఆసియాలో రెండవ ప్రమాదకారి వ్యాధిగా క్యాన్సర్ మారింది.

## మజ్జిగ తాగితే బోలెడు లాభాలు..

మజ్జిగ తాగడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు చాలా ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వైద్యులు కూడా పెరుగు కాకుండా మజ్జిగ వేసుకొని అన్నం తినమని సూచిస్తారు. నిజానికి మజ్జిగ ఎలా ఎప్పుడు ఏ సమయంలో తాగిన ఎటువంటి నష్టం లేదని చెబుతున్నారు. మీ దిన చర్యలో భాగంగా మీరు భోజనం చివరిలో మజ్జిగ వేసుకొని తింటే మంచిది. లేదంటే భోజనం చేసాక ఒక గ్లాస్ మజ్జిగ తాగినా పర్వాలేదు అంటున్నారు. భోజనం తర్వాత తీసుకునే మజ్జిగతో మరిన్ని లాభాలు ఉన్నాయంటున్నారు నిపుణులు.మజ్జిగలో కాల్షియం, విటమిన్లు అధికంగా ఉంటాయి. అందుకే మజ్జిగను రోజూ తినే ఆహారంలో తీసుకుంటే ఆరోగ్యం మెరుగు పడుతుంది. ఆయుష్య పెరుగుతుంది.

మజ్జిగలో కాల్షియంతో పాటు, ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు కూడా అధికంగా ఉంటాయి. కొవ్వులు తక్కువగా ఉన్న బటర్ మిల్క్ లో లాక్టిక్ యాసిడ్ అని పిలువబడే మంచి బ్యాక్టీరియా ఉంటుంది. మజ్జిగలో కాల్షియం, విటమిన్లు అధికంగా ఉంటాయి. అందుకే మజ్జిగను రోజూ తినే ఆహారంలో



తీసుకుంటే ఆరోగ్యం మెరుగు పడుతుంది. ఆయుష్య పెరుగుతుంది. మజ్జిగలో కాల్షియంతో పాటు, ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు కూడా అధికంగా ఉంటాయి. కొవ్వులు తక్కువగా ఉన్న బటర్ మిల్క్ లో లాక్టిక్ యాసిడ్ అని పిలువబడే మంచి బ్యాక్టీరియా ఉంటుంది. లాక్టిక్ యాసిడ్ అనే ఈ బ్యాక్టీరియా మనుషుల్లో రోగనిరోధక శక్తిని మెరుగుపరచడంలో సహాయం చేస్తుంది. బటర్ మిల్క్‌లో విటమిన్లు అధికంగా ఉంటాయి. ఇది ఆరోగ్యానికి ఎంతో మంచిది. మజ్జిగ కేవలం చలవ చేయడం మాత్రమే కాదు.. ఇంకా ఎన్నో ప్రయోజనాలను చేకూరుస్తుందని.. బరువు తగ్గడంలో ఉపయోపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇది శరీరంపై ప్రత్యేకించి జీర్ణవ్యవస్థపై శీతలీకరణ ప్రభావాన్ని అందిస్తుంది, యాసిడ్ రిఫ్లక్స్ కారణంగా కడుపు లైనింగ్‌లో ఏర్పడే చికాకును తగ్గిస్తుంది. ఆహారంతో పాటు మజ్జిగను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా మారుతుంది. ఇది ఎసిడిటీని అదుపు చేసి ఎముకలను బలపరుస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి మజ్జిగ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. మజ్జిగ ప్రోబయోటిక్ అంటే అందులో ఆరోగ్యకరమైన లాక్టిక్ యాసిడ్ బ్యాక్టీరియా ఉంటుంది. జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా కీలక పాత్ర పోషిస్తుంది. మజ్జిగ అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలకు కూడా సహాయపడుతుంది. మజ్జిగలో విటమిన్ డి ఉంటుంది. ఇది కాల్షియం శోషణకు సహాయపడుతుంది. ఎముకలు బలపడతాయి. స్త్రీలు రుతుక్రమం తర్వాత మజ్జిగ తీసుకోవడం మంచిది. ఖాళీ కడుపుతో మరీ మంచిది. నిత్యం పల్చని మజ్జిగను తయారు చేసుకుని తాగితే తప్పక త్వరలోనే ఫలితం కనిపిస్తుంది.

## శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి పాదాలను చూస్తే అర్థమవుతుంది

జీవనశైలి సక్రమంగా ఉన్నప్పుడే ఎలాంటి సమస్యలు ఉండవంటున్నారు వైద్య నిపుణులు. కానీ ఇప్పుడున్న బిజీలైఫ్‌లో ప్రతి ఒక్కరి జీవనశైలిలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ రోజుల్లో ఎంతో మందికి రకరకాల అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. అందుకు కారణం జీవనశైలిలో మార్పులు. ఒకప్పుడు కంటే ప్రస్తుతం రకరకాల సమస్యలతో బాధపడేవారు చాలా మంది ఉన్నారు. జీవనశైలి సక్రమంగా ఉన్నప్పుడే ఎలాంటి సమస్యలు ఉండవంటున్నారు వైద్య నిపుణులు. కానీ ఇప్పుడున్న బిజీలైఫ్‌లో ప్రతి ఒక్కరి జీవనశైలిలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారం వివిధ వ్యాధులకు ప్రధాన కారణాలు. ముఖ్యంగా యువత ఎక్కువగా కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నారు. ఇప్పుడు గుండెపోటు వయసు 40 ఏళ్లకు తగ్గిందని వివిధ అధ్యయనాలు కూడా చెబుతున్నాయి. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగడమే దీనికి కారణం. కానీ సమస్య ఏమిటంటే శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతున్నా, రక్తపరీక్ష చేసేంత వరకు తెలియడం లేదు. కొలెస్ట్రాల్ పెరిగినప్పుడు కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. ఇది చాలా మందికి తెలియదు. మీ పాదాలను గమనించడం ద్వారా మీ కొలెస్ట్రాల్ పెరుగుతుందో లేదో మీరు తెలుసుకోవచ్చు. మీకు ఏవైనా లక్షణాలు



కనిపిస్తే జాగ్రత్తగా ఉండండి? ఉదయం లేవగానే మీ పాదాలు ఉబ్బినట్లుగా కనిస్తే జాగ్రత్తగా ఉండాలి. బహుశా కాలికి గాయం కాకపోవచ్చు. యూరిక్ యాసిడ్ పెరగడం వల్ల కాళ్ల వాపులు వస్తాయని చాలా మంది అనుకుంటారు. అయితే, పాదాల వాపుకు కారణం శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగడమే కారణమని నిపుణులు చెబుతున్నారు. మీరు కొన్నిసార్లు మీ కాళ్ళలో నొప్పిగా ఉన్నా, కాళు చచ్చుబడిపోయినా కాళ్ల రక్తనాళాల్లో కొలెస్ట్రాల్ పేరుకుపోయి ఉండవచ్చు. ఫలితంగా కాళ్లకు సరైన రక్త ప్రసరణ నిలిచిపోతుంది. అందుకే చిన్నపాటిగా నొప్పి మొదలవుతుంది. ఇది రాత్రి నిద్రిస్తున్నప్పుడు మొదలవుతుంది. కాలి కండరాలు ఎప్పుడు ఒత్తిడికి గురవుతాయి. అరికాళ్ల కింద మంటలు రావచ్చు. రక్తంలో కొలెస్ట్రాల్ పెరిగితే, కాళ్ల నరాలు దెబ్బతింటాయి. కాళ్లలో తిమ్మిర్లు, కాలి వాపు వంటి లక్షణాలు కనిపిస్తాయి. రక్తంలో కొలెస్ట్రాల్ పెరిగితే రాత్రిపూట పాదాలు నిరంతరం చల్లగా ఉంటాయి. శీతాకాలం లేదా వేడి లేదా వర్షాకాలంలోనూ అలాగే ఉండవచ్చు. అన్ని సీజన్లలో రాత్రిపూట చలి పాదాలు, ఇది రెగ్యులర్‌గా ఉంటే జాగ్రత్తగా ఉండటం అవసరం. వెంటనే వైద్యులను సంప్రదించాల్సి ఉంటుందని గుర్తించుకోండి. కొలెస్ట్రాల్ పెరిగితే కొద్ది దూరం నడవగానే అలసిపోవడం, ఊపిరి పీల్చుకోవడంలో సమస్యలు తలెత్తుతుంటాయి. కానీ అధిక కొలెస్ట్రాల్ మిమ్మల్ని కొద్దిగా అలసిపోయేలా చేస్తుంది. అందుకే జాగ్రత్తగా ఉండండి. వైద్య సలహా తీసుకోండి. రక్త పరీక్ష చేయించుకోండి.

# సినిమా

## ఆ వార్తలే నిజమయ్యాయి..

### అక్కడే బాలకృష్ణ డాకు మహారాజ్ ప్రీ రిలీజ్ ఈవెంట్

నందమూరి బాలకృష్ణ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్ డాకు మహారాజ్ ఎన్‌బీకే 109 గా వస్తోన్న ఈ మూవీకి బాబీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. యూఎస్‌ఏలో ప్రీ రిలీజ్ ఈవెంట్ ప్లాన్ చేస్తున్నారని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై అధికారిక ప్రకటన జారీ చేశారు మేకర్స్. టెక్సాస్‌లోని డల్లాస్‌లో 2025 జనవరి 4న సాయంత్రం 6 గంటల నుంచి ఈవెంట్ జరుగనుంది. %వఖుం ుతీబర్ జఖ ుప్రమ్ఫ్తీవ% ఈవెంట్‌కు వేదిక కానుంది. మాస్ పేలుడును వీక్షించుకునే మిమ్మల్ని మీరు సన్నద్ధం చేసుకోండి.. అంటూ వార్తను అందరితో షేర్ చేసుకుంది బాలకృష్ణ టీం. ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, శ్రద్ధా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ విలన్‌గా నటిస్తుండగా.. ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.



## మూడు రోజుల్లో రూ.200 కోట్లు..
## బాలీవుడ్‌లో బీభత్సం సృష్టిస్తున్న పుష్ప 2..

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన క్రేజీ సీక్వెల్ పుష్ప 2 ది రూల్ బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తుంది. ఈ సినిమా హిందీలో షారుఖ్ ఖాన్ జవాన్ పేరిటా ఉన్న రికార్డును బద్దలుకొట్టిన విషయం తెలిసిందే. హిందీలో జవాన్ సినిమా ఫస్ట్ డే రూ.65 కోట్ల కలెక్షన్స్ రాబట్టగా.. ఫస్ట్ రోజు ఆ రికార్డును అధిగమించాడు అల్లు అర్జున్. మొదటి రోజు రూ.72 కోట్ల కలెక్షన్లు రాబట్టిన విషయం తెలిసిందే. తాజాగా మూడో రోజు ఏకంగా రూ.74 కోట్ల వసూళ్లను రాబట్టింది. దీంతో మొదటి రోజు సాధించిన రూ.72 కోట్ల కలెక్షన్లు అధిగమించి తన రికార్డును తానే తిరగరాశాడు. దీంతో హిందీలో మూడు రోజుల్లో ఈ చిత్రం రూ.205 కోట్లు రాబట్టిన తొలి తెలుగు చిత్రంగా నిలిచింది. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 12000 వేలకు పైగా థియేటర్లలో విడుదలైన విషయం తెలిసిందే.




## ఓటీటీలోకి వచ్చేసిన సూర్య కంగువ

తమిళ అగ్ర కథానాయకుడు సూర్య ప్రధాన పాత్రల్లో నటించిన పీరియాడిక్ యాక్షన్ డ్రామా కంగువ స్టూడియో గ్రీన్ అధినేత కేఈ జ్ఞానవేల్ ఈ సినిమాను నిర్మించగా.. సిరుత్తై శివ దర్శకత్వం వహించాడు. ఈ చిత్రం నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఫస్ట్ షో నుంచే ఈ మూవీకి మిక్స్‌డ్ టాక్ రావడంతో బాక్సాఫీస్ వద్ద ఘోర పరజయం అందుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం విడుదల నెల కూడా కాకుండానే ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం ప్రస్తుతం తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది. దిశా పటానీ, బాబీ డియోల్, యోగి బాబు కీలక పాత్రల్లో నటించగా.. దేవిశ్రీప్రసాద్ సంగీతం అందించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. రష్యాకు చెందిన కొందరు శాస్త్రవేత్తలు కొందరు పిల్లలను బంధించి, వారిపై ప్రయోగాలు చేస్తుంటారు. వారి నుంచి ఓ పిల్లాడు తప్పించుకోవడంతో ఈ కథ మొదలవుతుంది. తప్పించుకున్న పిల్లాడు ఫ్రాన్సిస్(సూర్య) దగ్గరకు చేరతాడు. ఆ పిల్లాడెవరో ఫ్రాన్సిస్‌కి తెలీదు. కానీ ఇబ్బందుల్లో ఉన్నాడని అర్థం చేసుకుంటాడు. రష్యన్ దుండగలు ఆ పిల్లాడ్ని వెంబడిస్తుంటారు. ఫ్రాన్సిస్ కాపాడుతుంటాడు. అసలు ఆ పిల్లాడెవరు? ఫ్రాన్సిస్ దగ్గరకే ఎందుకు చేరాడు? ఫ్రాన్సిస్‌కీ ఈ పిల్లాడికీ ఉన్న సంబంధం ఏంటి? అసలు 'కంగువ' అంటే ఎవరు? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమే మిగతా కథ.



## హింస మా భాష కాదు..
## స్టన్నింగ్‌గా విజయ్ సేతుపతి
## విడుదల పార్ట్ 2 ట్రైలర్



కోలీవుడ్ డైరెక్టర్ వెట్రిమారన్ –విజయ్ సేతుపతి వస్తోన్న సీక్వెల్ ప్రాజెక్ట్ విడుదల పార్ట్ 2 సూరి మరో ప్రధాన పాత్రలో నటిస్తోన్న ఈ సీక్వెల్‌లో మంజు వారియర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ ట్రైలర్‌ను లాంచ్ చేశారు మేకర్స్. ప్రాంతం, జాతి, భాష అని జనాల్ని ఒకటిగా చేసే పని నేను మొదలుపెట్టినప్పుడు ఏర్పాటు చేసిన ఈ కులం, మతం, వేర్పాటు వాదం దేనితోను మీరు రాజకీయం చేయలేకపోయారు. అప్పుడు మొదలైందీ భయం అంటూ షురూ అయిన ట్రైలర్ హింస మా భాష కాదు.. కానీ ఆ భాష కూడా మాకు మాట్లాడం వచ్చనే డైలాగ్స్ వెనుక బడిన ప్రజల కోసం పోరాడే పెరుమాళ్ స్టోరీ నేపథ్యంలో సినిమా సీరియస్ ట్రాక్‌తో ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేసింది. ఈ చిత్రానికి ఇళయరాజా సంగీతం అందిస్తున్నాడు. ఈ మూవీని డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. ఈ ఫ్రాంఛైజీలో విజయ్ సేతుపతి గిరిజనులకు అండగా నిలిచే పెరుమాళ్ వాథియార్ పాత్రలో నటిస్తున్నాడు విజయ్ సేతుపతి. మక్కల్ సెల్వన్‌కు జోడీగా మంజువారియర్ నటిస్తోంది. అడవి బిడ్డలైన గిరిజనులకు, పోలీసులకు మధ్య నడిచే పోరాటం నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది.

## అఫీషియల్..
## రష్మిక మందన్నా ది గర్ల్‌ఫ్రెండ్‌కు విజయ్ దేవరకొండ సపోర్ట్




పుష్ప 2 ది రూల్ సక్సెస్‌ను ఫుల్ ఎంజాయ్ చేస్తోంది నేషనల్ క్రష్, కన్నడ సోయగం రష్మిక మందన్నా బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్న ఈ భామ లీడ్ రోల్‌లో నటిస్తోన్న సినిమా ది గర్ల్‌ఫ్రెండ్ టాలీవుడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీకి స్టార్ యాక్టర్ విజయ్ దేవరకొండ సపోర్ట్ ఇవ్వబోతున్నాడని ఇప్పటికే ఓ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా దీనికి సంబంధించి అధికారిక ప్రకటన బయటకు వచ్చింది. ఇప్పటికే అనౌన్స్‌మెంట్ వీడియో అందరి ఫోకస్ తన వైపు తిప్పుకుంటున్న రష్మిక ఇక టీజర్‌తో సందడి చేయనుంది. ఈ మూవీ టీజర్‌ను రౌడీబాయ్ రేపు (డిసెంబర్ 9)ఉదయం 11:07 గంటలకు లాంచ్ చేయనున్నాడు. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. బాయ్‌ఫ్రెండ్ విజయ్ దేవరకొండ రష్మిక టీజర్ లాంచ్ చేస్తుండటంతో అభిమానుల్లో క్యూరియాసిటీ పెరిగిపోతుంది. ఇంతకీ టీజర్‌ఎలాంటి కంటెంట్ ఉండబోతుందనేది ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు అభిమానులు, మూవీ లవర్స్. ఈ చిత్రంలో చికాగో భామ అనూ ఇమ్మాన్యుయేల్ కీ రోల్‌లో నటిస్తుండగా.. కన్నడ యాక్టర్ దీక్షిత్ శెట్టి కీలక పాత్ర పోషిస్తున్నాడు.అల్లు అరవింద్ సమర్పణలో మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై విద్య కొప్పినీడి, ధీరజ్ మొగిలినేని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి పాపులర్ మలయాళ మ్యూజిక్ డైరెక్టర్ హేశమ్ అబ్దుల్ వహబ్ సంగీతం అందిస్తుండటంతో ఆల్బమ్‌పై అంచనాలు ఆరీగానే ఉన్నాయి.

# మా తడఖా చూపిస్తాం..

**హైదరాబాద్ :** తమ పట్ల అసభ్యంగా ప్రవర్తించి, నోరు పారేసుకున్న సుల్తాన్ బజార్ ఏసీపీ శంకర్, సీఐ శ్రీనివాసాచారి తమకు క్షమాపణలు చెప్పాల్సిందేనని ఆశా వర్కర్లు డిమాండ్ చేశారు. పోలీసులు తమకు క్షమాపణలు చెప్పకపోతే పరిస్థితి వేరేలా ఉంటదని ఆశా వర్కర్లు హెచ్చరించారు.

అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు తమకు రూ. 18 వేలు ఫిక్స్‌డ్ జీతాలు ఇవ్వాలని కోఠిలోని డీఎంఈ కార్యాలయం వద్ద తాము శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తుంటే, పోలీసులు దాడులకు పాల్పడ్డారని ఆశా వర్కర్లు వాపోయారు. సొమ్మసిల్లి పడిపోయిన ఇద్దరు ఆశా వర్కర్లు ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు. ఆశా వర్కర్ స్పృహ తప్పి పడిపోయింది అని చెప్పినా వినకుండా పోలీసులు లాగి పడేశారని కన్నీరు పెట్టుకున్నారు.

ఆశా వర్కర్ కళ్లు తిరిగి పడిపోయినా కూడా పోలీస్ వాళ్లు



పట్టించుకోకుండా, దౌర్జన్యంగా వ్యానులో ఎత్తేశారని పేర్కొన్నారు. ఆశా వర్కర్ సృహా తప్పిపోయిందని చెప్పినా కూడా పట్టించుకోకుండా, గంట సేపు ఆసుపత్రికి తీసుకెళ్ళకుండా సిటీలో తిప్పారు. ఇంకో ఆశా వర్కర్ కూడా తనకు ఒంట్లో బాలేదని చెప్పినా కూడా పోలీసులు మాట వినలేదు. వ్యానులో కుక్కల్లా తిప్పారు కానీ ప్రాణాపాయ స్థితిలో ఉన్నా పోలీసులు ఆసుపత్రికి తీసుకెళ్ళలేద. మా ఆశా వర్కర్‌కు ఏమైనా అయితే పరిస్థితి చాలా తీవ్రంగా ఉంటుంది. ఎస్ఐ శ్రీనివాస్ చారి మా ఆశా వర్కర్‌ను లంలి దానా అని తిట్టాడు. మహిళల పట్ల పోలీసులు ప్రవర్తించే తీరు ఇదేనా అని ఆశా వర్కర్లు నిలదీశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నామని ఆశా వర్కర్లు స్పష్టం చేశారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఆశా వర్కర్లు దుమ్మెత్తి పోశారు. మమ్మల్ని ఎంత ఇబ్బందులకు గురి చేశాడో అంతకంత అనుభవిస్తాడంటూ ఆశ వర్కర్ల వార్నింగ్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి పోలీస్ వాళ్లతో మమ్మల్ని కొట్టించి, మమ్మల్ని రోడ్డుపైకి లాగించాడు. రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి. లేదంటే ఆశాల తడాఖా ఏంటో చూపిస్తాం అని రేవంత్ రెడ్డిని ఆశా వర్కర్లు హెచ్చరించారు.

# 4 కోట్ల ప్రజల భావోద్వేగం

-మొదటిపేజీ తరువాయి

భావోద్వేగం అని రేవంత్ అన్నారు. తెలంగాణ సంప్రదాయాలు, సంస్కృతి, చారిత్రక నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకుని విగ్రహానికి రూపకల్పన చేశామని తెలిపారు. చాకలి ఐలమ్మ, సమ్మక్క, సారలమ్మల స్ఫూర్తితో విగ్రహాన్ని రూపొందించామని చెప్పారు.

ప్రశాంత వదనంతో, సంప్రదాయ కట్టుబొట్టుతో విగ్రహాన్ని తీర్చిదిద్దామని తెలిపారు. గుండుపూసలు, ముక్కుపుడక, ఆకుపచ్చ చీర, కడియాలు, మెట్టెలతో విగ్రహాన్ని తయారు చేశామని చెప్పారు. వరి, జొన్న, సజ్జలు, మొక్కజొన్నలు తల్లి చేతిలో కనిపించేలా చేశామని చెప్పారు. పీఠంలోని నీలి రంగు... గోదావరి, కృష్ణమ్మల గుర్తులని అన్నారు. చరిత్ర ఉన్నంత వరకు తెలంగాణ తల్లి నిలిచిపోవాలని ఆకాంక్షించారు.



**ఇప్పటికీ అధికారికంగా గుర్తింపు లేదు...**

అసెంబ్లీలో తెలంగాణ తల్లిపై చర్చకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదన చేశారు. తెలంగాణ తల్లి విగ్రహంపై అసెంబ్లీ వేదికగా సీఎం ప్రకటన చేశారు. "సంస్కృతికి ప్రతిరూపమే తెలంగాణ తల్లి. 4కోట్ల ప్రజలను ఏకం చేసి నడిపించిన తల్లి తెలంగాణ తల్లి. అలాంటి తల్లి రూపాలు ఇప్పటికే జన బాహుళ్యంలో ఉన్నాయి. వాటికి ఇప్పటికీ అధికారికంగా గుర్తింపు లేదు. మన సంప్రదాయాలు, సంస్కృతి ఉట్టి పడేలా తెలంగాణ తల్లిని రూపొందించాం. చరిత్రకు దర్పంగా పీఠాన్ని రూపొందించాం. తెలంగాణ తల్లిని ఈ రోజు సచివాలయంలో ఆవిష్కరిస్తున్నాం" అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**నా తెలంగాణ.. కోటి రత్నాల వీణ**

"డిసెంబర్ 9 తెలంగాణ ప్రజల పర్వదినం. 2009 డిసెంబర్ 9న తెలంగాణ ప్రకటన వచ్చింది. తెలంగాణ ప్రజల ఆకాంక్షను ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ నెరవేర్చారు. ప్రజలు తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేశారు. నా తెలంగాణ.. కోటి రత్నాల వీణ అన్న దాశరథి మాటలు నిత్యసత్యం. భూ ప్రపంచంలో ఏ జాతికైనా గుర్తింపు.. ఆ జాతి అస్తిత్వమే. అస్తిత్వానికి మూలం సంస్కృతి. సంస్కృతికి ప్రతిరూపమే తెలంగాణ తల్లి. స్వరాష్ట్ర పోరాట ప్రస్థానంలో సకల జనులను ఐక్యం చేసింది తెలంగాణ తల్లి. జాతి భావనకు జీవం పోసింది తెలంగాణ తల్లి. నిరంతరం చైతన్యపరిచి లక్ష్యసాధనవైపు నడిపింది తెలంగాణ తల్లి" అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

**తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు**

"తెలంగాణ సమాజం ఆరు దశాబ్దాలు పోరాటం చేసింది. ఓయూ, కేయూ కీలక భూమిక పోషించాయి. సామాజిక బాధ్యతతో విద్యార్థులు ఉద్యమ బాట పట్టారు. శ్రీకాంతాచారి వంటి చాలా మంది విద్యార్థులు అమరులయ్యారు. ఉద్యమాన్ని గౌరవించి డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసింది. తెలంగాణ రాష్ట్ర గీతం, విగ్రహం విషయంలో అధికారిక నిర్ణయం తీసుకోలేదు. సంస్కృతికి ప్రతిరూపమే తల్లి. 4కోట్ల ప్రజలను ఏకం చేసి నడిపించిన తల్లి తెలంగాణ తల్లి. అలాంటి తల్లి రూపాలు ఇప్పటికే జన బాహుళ్యంలో ఉన్నాయి. వాటికి ఇప్పటికీ అధికారికంగా గుర్తింపు లేదు. మన సంప్రదాయాలు, సంస్కృతి ఉట్టి పడేలా తెలంగాణ తల్లిని రూపొందించాం. చరిత్రకు దర్పంగా పీఠాన్ని రూపొందించాం. తెలంగాణ తల్లిని ఈ రోజు సచివాలయంలో ఆవిష్కరిస్తున్నాం. ప్రతి ఏడాది డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహిస్తాం" అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు.

**రాజకీయాలు పక్కన పెడదాం**

"తెలంగాణ ప్రతిరూపమే అధికారికంగా లేదు. అందరితో చర్చించి తెలంగాణ తల్లి రూపంపై నిర్ణయం తీసుకున్నాం. దేవతలా ఉండాలా లేక మన ఇంట్లో తల్లిలా ఉండాలా అనే చర్చ జరిగింది. తల్లి ప్రతి రూపమే పెట్టుకోవాలనే అభిప్రాయం వచ్చింది. అందుకే ఈ రోజు బహుజన తల్లిని ఆవిష్కరిస్తున్నాం. కొందరికి ఇది నచ్చలేదు. ఒక కుటుంబం, ఒక వ్యక్తి తెలంగాణ అనే భావన మంచిది కాదు. ఈ ఒక్క రోజు రాజకీయాలు పక్కన పెడదాం. రేపటి నుంచి రాజకీయ అంశాలు ప్రస్తావిద్దాం. అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

# కనిపించని...నామా నాగేశ్వరరావు...

**ఖేల్ ఖతం.. దుకాణం బంద్.**

**ఖమ్మం :** ఆ జిల్లాను చూస్తుంటే.. ప్రతిపక్షనేతలు అస్త్ర సన్యాసం చేశారా అన్నట్లుగా పరిస్థితి మారిందట. గత ప్రభుత్వం హయాంలో ఓ వెలుగు వెలిగిన నేతలంతా.. ప్రస్తుతం సైలెంట్ మోడ్‌లో వెళ్లిపోవటంతో.. పార్టీ శ్రేణులు అయోమయంలో పడ్డారట. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో కారు పార్టీ నేతలు మౌనం.. దేనికి సంకేతమేనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ మాట ఃఖీూ నేతలకు అచ్చుగుద్దినట్లు సరిపోతుందంటే అతిశయోక్తి కాదేమో. గులాబీ అధినేత కేసీఆర్ సహా చాలా మంది నేతలూ ఎన్నికల ఫలితాలు తర్వాత జనంలోకి రావటం లేదట. చాలాకాలంగా కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితం కాగా.. ఇతరకీలక నేతలూ.. నియోజకవర్గాల్లో ఉండని పరిస్థితి నెలకొంది. నమ్ముకున్న నేతలు తమను దూరం పెడుతున్నారంటూ గులాబీ శ్రేణులు, కార్యకర్తలూ ఆందోళనలో ఉన్నట్లు టాక్ నడుస్తోంది.ఒకరిద్దరు ఃఖీూ మాజీలు.. అప్పుడప్పుడు నియోజకవర్గాలకు వస్తున్నా.. తూతూమంత్రంగా వచ్చి వెళ్లిపోతున్నారనే వాదనలు ఉన్నాయి. ఆ విషయాన్ని సొంత పార్టీ నేతలే చర్చించుకుంటున్నారట. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పరిస్థితి అయితే మరీ దారుణం అంటున్నారు రాజకీయ నిపుణులు. పదేళ్లపాటు అధికారంలో ఉండగా ఓ వెలుగు వెలిగిన ప్రజాప్రతినిధులు.. అధికారం చేజారాక.. జిల్లా వైపు కనీసం చూడటం లేదని టాక్ నడుస్తోంది. మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు అయితే.. అసలు సొంత నియోజకవర్గంలో తిరిగిన సందర్భాలు లేవనేది స్థానికులు వాదనగా తెలుస్తోంది. తాము గెలిపించి ఆయన్ను పార్లమెంటుకు పంపించామని.. గెలుపు ఓటములు సహజం అని తెలిసినా.. నామా నాగేశ్వరరావు తమకు అందుబాటులో లేరంటూ కొందరు గులాబీబాస్‌కు కంప్లైంట్ చేసే పరిస్థితి వచ్చిందట.నామా నాగేశ్వరరావు పదవిలో ఉన్నా? లేకున్నా జిల్లాలో కనిపించేది తక్కువేనని ఖమ్మం వాసులే చర్చించుకుంటున్నారట. పార్టీ సముచిత స్థానం కల్పించినా.. జిల్లా ప్రజలను సమస్యలు పక్కన పెట్టి.. సొంత ప్రయోజనాలే లక్ష్యంగా ఆయన పనిచేస్తుంటారని.. సొంత పార్టీ నేతలే చర్చించుకుంటున్నారు. పార్లమెంట్ ఎన్నికలు ముగిసి.. ఆరు నెలలు కావొస్తున్నా.. పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో నామా పర్యటించిన దాఖలాలు లేవట. ఎప్పుడో ఒకసారి కొత్తగూడెం నియోజకవర్గంలో ఆయన పర్యటించారు తప్ప.. తమను పట్టించుకోవటం లేదనేది ఓటర్ల మాటగా తెలుస్తోంది. విపక్షంలో ఉన్నా.. తమ సమస్యలపై వినిపించాల్సిన వ్యక్తి.. కనీసం కంటికి కనిపించటం లేదనే వార్తలు గుప్పుమంటున్నాయిఖమ్మం పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజకవర్గాల్లోని సమస్యలపై నాడు గళమెత్తిన నేత.. ఇప్పుడు ఎందుకు సైలెంట్ అయ్యారన్నది కార్యకర్తల ప్రశ్నగా తెలుస్తోంది. కనీసం పార్టీ కార్యక్రమాలకు హాజరుకాలేనంత బిజీగా మారిపోయారా లేక మొహం చెల్లక సొంత ఇలాఖాలో ఉండలేకపోతున్నారా అనే చర్చ సాగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి కార్యక్రమాల్లో దూసుకుపోవటంతో పాటు గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలపై దృష్టి సారించింది. దీంతో నామా తనకు అవినీతి మరక అంటుకుంటుందనే భయంతోనే జిల్లాలో అడుగుపెట్టడం లేదనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎలాంటి తప్పు చేయనప్పుడు ఆయన ఎందుకు భయపడుతున్నారనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఎప్పుడు ఏ కేసు తనపై నమోదవుతుందనే భావనలోనే నామా తమకు దూరం అయ్యారని సొంత పార్టీలోని కొందరు చర్చించుకుంటున్నారట.మరోవైపు.. నామా నాగేశ్వరరావు కూడా పార్టీ మారతారనే వార్తలూ గుప్పుమంటున్నాయి. దీనికోసం అనుచరులతో మాజీ ఎంపీ చర్చలు జరిపినట్లు సమాచారం. మూడుసార్లు ఎంపీగా గెలిపొందినా.. నామా నాగేశ్వరరావు సొంత క్యాడర్‌ను కానీ.. అనుచరగణాన్ని గానీ సమకూర్చుకోలేకపోయారనే అపవాదు మూటగట్టుకున్నారు. అధికారం ఉన్నప్పుడే అడపాదడపా పర్యటనలు మినహా చేసిన అభివృద్ధి లేదనేది మరికొందరి మాటగా తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. గతంలో ఎమ్మెల్యేలకు తెలియకుండా నియోజకవర్గాల్లో తిరగవద్దని మాజీ సీఎం కేసీఆర్.. ఆనాడు ఆదేశించారట. కాబట్టి దీనికి లోబడే నామా ప్రవర్తిస్తున్నారనే వాదనలూ తెరపైకి వస్తున్నాయి.అంతకుముందు టీడీపీలో ఉన్న సమయంలో కానీ.. తర్వాత బీఆర్ఎస్ గూటికి చేరినప్పుడు కానీ.. నామాకు.. నా అనే వాళ్లు లేరనేది కార్యకర్తల్లో సాగుతున్న చర్చ. తనకంటూ ప్రత్యేక సైన్యాన్ని సమకూర్చుకోవటంలో ఆయన విఫలం అయ్యారనే పొలిటికల్ వర్గాల్లోనూ టాక్ నడుస్తోంది. ఈ ఘటనలు పరిశీలిస్తే.. నామా సొంత జిల్లాలో పర్యటిస్తే పట్టుమని పదిమంది కూడా రారని కాంగ్రెస్ ఆరోపణలకు మరింత బలం చేకూరినట్లు అవుతోందని పొలిటికల్ వర్గాల్లో టాక్.గత ఎన్నికల్లో గులాబీపార్టీ జిల్లాలో భారీగా ఓటమి చెందడానికి నామా నాగేశ్వరరావు ఒంటెద్దు పోకడలు కూడా కారణమనే వార్తలు గుప్పుమంటున్నాయి. అధికారంలో ఉండగా.. తమను పట్టించుకోని మాజీఎంపీకి వ్యతిరేకంగా.. ఓ వర్గం నేతలు పనిచేశారనే వాదనలూ ఉన్నాయి. కారు పార్టీ జెండాను కష్టపడి మోసిన తమకు.. నామా ఎప్పుడూ సహకరించలేదనే కొందరు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారట. జనంలోంచి వస్తున్న వార్తలతో మాజీ ఎంపీ మరింత సతమతం అవుతున్నట్లు సమాచారం. ఎన్నికల సమయంలో సామాజిక, ఆర్థికబలాన్ని ముందుకు తెస్తూ.. వాటినే ఆయన నమ్ముకున్నారు తప్ప.. ప్రత్యేక బలం లేదనేది కాంగ్రెస్ ఆరోపణ. మరోవైపు.. జిల్లాలోని గులాబీ నేతల మధ్య ఉన్న గ్రూపు రాజకీయాలు నామాకు కలిసిరావటం లేదనే వార్తలు చక్కెర్లు కొడుతున్నాయి.గతంలో ఎంపీగా గెలిచినా ఓ మాజీమంత్రి అనుమతి లేకుండా నామా పర్యటనలు చేసిన దాఖలాలు లేవనేది ఇతరపార్టీల ఆరోపణగా తెలుస్తోంది. అప్పట్లోనే నామా నాగేశ్వరరావు.. ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారని.. గులాబీ బాస్ కూడా ఆ విషయంలో ఏమీ చేయలేదనే వాదనలు ఉన్నాయి. మాజీమంత్రి పువ్వాడ అజయ్, జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతా మధు మధ్య ఉన్న విభేదాలే.. నామా ఓటమికి కారణమనే వాదనలూ ఉన్నాయి. దీనివల్లే ఆనాడు కేసీఆర్.. నామాకు కొన్ని షరతులు విధించినట్లు తెలుస్తోంది. త్వరలో స్థానిక సంస్థలు జరగనున్న

## చరిత్రకు దర్పణంగా తెలంగాణ తల్లి

-మొదటిపేజీ తరువాయి

ఉంటే బాగుండేదని నా అభిప్రాయం" అననారు. అన్ని మారుస్తున్నారని.. అలాగే 317జీవోను కూడా మార్చాలని కోరారు. తెలంగాణ ఉద్యోగులకు న్యాయం చేయాలన్నారు. తెలంగాణను గత ప్రభుత్వం చిన్నా భిన్నం చేసిందని ఎమ్మెల్యే పాయల శంకర్ విమర్శలు గుప్పించారు.

**రాజకీయాలకు తావివ్వొద్దు: పోచారం**

"మేము కూడా తెలంగాణ పోరాటంలో ఉన్నాం. అందరూ హుందాగా ఉండాలి. తెలంగాణ తల్లి రూపకల్పన అభినందనీయం" అని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. రాజకీయాలకు తావివ్వొద్దన్నారు. పార్టీలకు అతీతంగా అందరూ తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణలో పాల్గొనాలని కోరారు. తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పనను ఆహ్వానిస్తున్నట్లు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

**సీఎం కీలక ప్రకటన..**

అంతకు ముందు.. అసెంబ్లీలో తెలంగాణ తల్లిపై చర్చకు ప్రతిపాదన చేసిన సీఎం రేవంత్.. తెలంగాణ తల్లి విగ్రహంపై కీలక ప్రకటన చేశారు. సంస్కృతికి ప్రతిరూపమే తల్లి అని.. 4 కోట్ల ప్రజలను ఏకం చేసి నడిపించిన తల్లి తెలంగాణ తల్లి అని అన్నారు. అలాంటి తల్లి రూపాలు ఇప్పటికే జన బాహుళ్యంలో ఉన్నాయన్నారు. వాటికి ఇప్పటికీ అధికారికంగా గుర్తింపు లేదని తెలిపారు. మన సంప్రదాయాలు, సంస్కృతి ఉట్టి పడేలా తెలంగాణ తల్లిని రూపొందించామని చెప్పుకొచ్చారు. చరిత్రకు దర్పంగా పీఠాన్ని రూపొందించామన్నారు. తెలంగాణ తల్లిని ఈ రోజు సచివాలయంలో ఆవిష్కరిస్తున్నామని తెలిపారు. అలాగే ప్రతి ఏటా డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహిస్తామని సీఎం రేవంత్ ప్రకటించారు.

**కోదండరాం ఏమన్నారంటే..**

కాగా.. అసెంబ్లీ ఆవరణలో ఎమ్మెల్సీ కోదండరాం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. తెలంగాణ తల్లి విగ్రహంపై ఇంకా చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమంలో తెలంగాణ తల్లి విగ్రహం చారి అనే వ్యక్తి తయారు చేశారన్నారు. ఉద్యమ తెలంగాణ తల్లి – ఇప్పుడు ప్రభుత్వం పెడుతున్న తెలంగాణ తల్లి ఒకేలా ఉన్నాయన్నారు. కేసీఆర్ తెలంగాణ తల్లి విగ్రహం ఆయన సొంత నిర్ణయమని తెలిపారు. గతంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని అధికారికంగా ప్రకటించలేదన్నారు. ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహంపై అన్ని వర్గాల ప్రజల మధ్య చర్చ జరిగిందన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు వాస్తవం కాదని... ట్రోల్ చేసే వాళ్లకు చరిత్ర తెలియదన్నారు. తెలంగాణ తల్లి బొమ్మపై ఒక్కొక్కరు ఒక్కో అభిప్రాయం చెపుతారన్నారు. మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో కొంత మంది బతుకమ్మ ఆడరన్నారు. బతుకమ్మ ఉండాలా వద్దా అనే అంశాలపై చర్చ జరుగుతోందని కోదండరాం తెలిపారు.

## రాష్ట్రాన్ని సంక్షేమం వైపు నడిపిస్తున్నాం



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాదులో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. సచివాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 20 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. వేదమంత్రాల సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ గేయ రచయిత అందెశ్రీని సీఎం సన్మానించారు. గుండుపూసలు, హారం, ముక్కుపుడక, ఆకుపచ్చ చీర, కడియాలు, మెట్టెలతో పాటు చాకలి ఐలమ్మ, సమ్మక్క–సారక్క పోరాట స్ఫూర్తితో తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించారు. వరి, జొన్న, సజ్జలు, మొక్కజొన్న కంకులు తెలంగాణ తల్లి చేతిలో పొందుపరిచారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. సచివాలయం, ట్యాంక్ బండ్ పరిసరాలు జనసముద్రంగా మారాయి.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తాము 'టీఎస్'ను 'టీజీ'గా మార్చామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... ఈరోజు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి ఎన్నో ఏళ్ళు అవహేళనకు గురైందన్నారు. ఉద్యమం ఉవ్వెత్తున ఉన్న రోజుల్లో అందరూ 'టీజీ' అని రాసుకున్నారని గుర్తు చేశారు. కానీ గత ప్రభుత్వం 'టీఎస్' అని తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసిందన్నారు.

తెలంగాణ ఉద్యమం సమయంలో ప్రతిచోట 'జయ జయహే తెలంగాణ' వినిపించేదని, కానీ రాష్ట్రం వచ్చాక ఆ గేయానికి గౌరవం దక్కలేదని విమర్శించారు. అందుకే తాము ఈ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించామన్నారు. తెలంగాణ పదేళ్ల పాటు వివక్షకు గురైందన్నారు. ఎందరో కవులు, కళాకారులు ఉద్యమానికి ఊపిరిలూదారని, వారిని గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని తాము సంక్షేమం వైపు నడిపిస్తున్నామన్నారు.

**డిసెంబర్ 9కి ప్రత్యేకత ఉంది: భట్టివిక్రమార్క**

తెలంగాణ ఇస్తున్నట్లు కేంద్రం నుంచి తొలి ప్రకటన వచ్చింది డిసెంబర్ 9వ తేదీనే అని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకున్నట్లు చెప్పారు. కానీ తెలంగాణ వచ్చాక గత పదేళ్లు ఆంక్షలు నెరవేరలేదన్నారు. తొమ్మిదిన్నరేళ్లు ప్రజలు నిర్బంధాల మధ్య గడిపారన్నారు. తాము అధికారంలోకి వచ్చాక హామీలను ఒక్కటొక్కటిగా నెరవేరుస్తున్నామన్నారు.

## ఏడాదిలో ఏం చేయకపోయినా సంబురాలా..



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకురాలు ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు గుప్పించారు. ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ సర్కారు ప్రజాపాలనోత్సవాలు జరుపుకోవడాన్ని ఆమె ఎద్దేవా చేశారు. ఏడాది కాలంగా ప్రజల కోసం ఏం చేయకపోయినా కాంగ్రెస్ పాలకులు సంబురాలు చేసుకోవడాన్ని తాను ప్రశంసిస్తున్నానని వ్యంగ్యంగా అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ఇవ్వగలిగినన్ని హామీలు ఇచ్చిందని, వారి హామీలను నమ్మి ప్రజలు అధికారం కట్టబెడితే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మినహా మరే ఒక్క హామీని కూడా ప్రభుత్వం నిలబెట్టుకోలేదని కవిత విమర్శించారు. ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, ఆ బస్సుల సంఖ్యను సర్కారు పూర్తిగా తగ్గించిందని ఆమె ఆరోపించారు. ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూనే మరోవైపు బస్సులు సరిపడా లేకుండా చేయడం ఒక రకంగా రాష్ట్ర మహిళలను అవమానించడమే అవుతుందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఏం చేయకపోయినా సర్కారు సంబురాలు చేసుకుంటుండటం చాలా విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. ప్రజల సమస్యలు పట్టించుకోకుండా నేతలు సంబురాలు చేసుకోవడం కాదని, ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజలతో కలిసి సంబురాలు చేసుకోవాలని ఆమె సూచించారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి నూతన విగ్రహాన్ని ఆవిష్కరించడంపై కూడా కవిత స్పందించారు. తెలంగాణ తల్లి గడిచిన 70 ఏళ్లుగా మనతో ఉన్నదని, కానీ మన సెంటిమెంట్లతో ఆడుకునే ప్రభుత్వాన్ని గతంలో ఎప్పుడూ చూడలేదని కవిత వ్యాఖ్యానించారు. కేవలం సోనియాగాంధీ పుట్టినరోజు కారణంతో, సోనియా దగ్గర పేరు సంపాదించాలనే స్వార్థంతో సీఎం రేవంత్‌రెడ్డి ఇవాళ తెలంగాణ తల్లి నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారని విమర్శించారు. ఈ చర్యను తాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నానని అన్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.